# తొలి అక్షరం

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

తెలుగు దిన పత్రిక

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 02 సంచిక - 96 పేజీలు - 6 శుక్రవారం 28 ఫిబ్రవరి 2025


## ఢిల్లీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా మోహన్ సింగ్ బిష్త్

**తొలి అక్షరం/న్యూఢిల్లీ, 27:** ఆరుసార్లు బిజెపి ఎంఎల్ఏగా ఉన్న మోహన్ సింగ్ బిష్త్(67) గురువారం ఢిల్లీ అసెంబ్లీకి డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయ్యారు. ఆయన పేరును ముఖ్య మంత్రి రేఖా గుప్తా ప్రతిపాదించారు. ప్రతిపాద తీర్మానాన్ని పర్యావరణ శాఖ మంత్రి మంజీందర్ సింగ్ సిర్సా బలపరి చారు. కాగా అనిల్ కుమార్ శర్మ ప్రతిపాదించిన రెండవ తీర్మానాన్ని గజేందర్ సింగ్ యాదవ్ బలపరిచారు. ప్రముఖ బిజెపి నాయకుడైన బిష్త్ ముస్తఫాబాద్ నుంచి ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందారు.ఆయన ఆప్ అభ్యర్థి అయిన ఆదిల్ అహ్మద్ ఖాన్‌ను 17000 ఓట్లతో ఓడించారు. బిష్త్ ఇదివరలో 1998 నుంచి 2015 వరకు కరావల్ నగర్‌కు ప్రాతినిధ్యం వహించారు. ఆ తర్వాత మళ్లీ 2020లో గెలుపొందారు. ఆమ్ ఆద్మీ పార్టీ దశాబ్ద కాలం పాలన తర్వాత బిజెపి ఇటీవల ఢిల్లీ పీఠాన్ని దక్కించుకుంది.



- ఆనాటి ప్రభుత్వం ఏపీఐఐసీ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు
- ప్రభుత్వాన్ని కోరిన దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ
- సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో భేటీ

# ప్రాజెక్టులపై పెండింగ్ వివాదాలను పరిష్కరించండి

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలంగాణలో వివిధ ప్రాజెక్టులపై సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న కేసులకు సంబంధించిన వివాదాలను పరిష్కరించాలని ఎమ్మార్ ప్రాపర్టీస్ సంస్థ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ ప్రతినిధులు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతో సమావేశమై వివిధ ప్రాజెక్టులపై నెలకొన్న వివాదాలను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. 2001లో ఉమ్మడి రాష్ట్రంలో దుబాయ్‌కి చెందిన ఎమ్మార్ ప్రాపర్టీస్ హైదరాబాద్‌లో కన్వెన్షన్ సెంటర్, హోటల్, గోల్ఫ్ కోర్సు, విల్లాల నిర్మాణం తదితర ప్రాజెక్టుల్లో పెట్టుబడులకు అప్పటి ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకుంది. ఆనాటి ఏపీఐఐసీతో ఆ సంస్థ చేసుకున్న ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని అప్పట్లో సీబీఐ, ఈడీ కేసులు నమోదయ్యాయి. ఏజెన్సీల దర్యాప్తులు, కోర్టుల్లో విచారణలు కొనసాగుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2015 అక్టోబర్‌లో అప్పటి ప్రభుత్వం ఎమ్మార్ సంస్థకు సంబంధించిన ప్రాజెక్టుల వివాదాల పరిష్కారానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సారథ్యంలో అయిదుగురు కార్యదర్శుల స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది. మరోవైపు కేంద్ర విదేశాంగ శాఖ, సొలిసిటర్ జనరల్ ఆఫ్ ఇండియా కూడా ఈ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వానికి

వివరాలు 2లో

# ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

- కుంభమేళాతో ప్రపంచమే ఆశ్చర్య పోయింది
- ఎవరికైనా అసౌకర్యం కలిగితే క్షమించండి
- కుంభమేలా ముగింపుపై మోడీ వెల్లడి



**తొలి అక్షరం/న్యూఢిల్లీ, ఫిబ్రవరి 27:** ప్రపంచంలోనే అతిపెద్ద ఆధ్యాత్మిక వేడుక 'మహాకుంభమేళా' ఘనంగా ముగిసింది. 45 రోజుల పాటు సాగిన ఈ కుంభమేళా విశేషాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన బ్లాగ్‌లో రాశారు. ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించడం అంత సులువు కాదన్నారు. ఏర్పాట్ల విషయంలో భక్తులెవరైనా అసౌకర్యానికి గురైతే గనుక అందుకు క్షమించాలని కోరారు. 'ఐక్యత కోసం జరిగిన మహాయజ్ఞం దిగ్విజయంగా ముగిసింది. భారతీయ ఐక్యతకు కుంభమేళా నిదర్శనంగా నిలిచింది. అంచనాలను మించి వివిధ ప్రాంతాల నుంచి కోట్లాది మంది

వివరాలు 2లో

# పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

- నిపుణులను సంప్రదించకుండానే ఎస్ఎల్‌బీసీ పనులు
- ఎస్ఎల్‌బీసీ ఘనటకు సీఎం రేవంత్‌దే పూర్తి బాధ్యత : కేటీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, 27:** సీఎంకు ఏపని ఎలా చేయాలో తెలియక ఇతరులపై ఆరోపణలు చేస్తున్నారని మాజీ మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. పదేళ్ల నాటి ప్రాజెక్టు పనులను నిపుణులను సంప్రదించకుండానే ప్రారంభించారని, 8 మంది కార్మికులు టన్నెల్ చిక్కుకో వడానికి అదే కారణమైందని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ఇతరులను నిందించడం మానుకుని పనిపైన దృష్టిపెట్టాలని సూచించారు. ఎస్–ఎల్‌బీసీ టన్నెల్లో 8 కార్మికులు చిక్కుకున్న ఘటనకు సంబంధించి సీఎం రేవంత్‌రెడ్డి మాజీ సీఎం కేసీఆర్‌ను నిందించడంపై కేటీఆర్ స్పందించారు. రేవంత్ రెడ్డికి పని చేతగాదని మండిపడ్డారు. 'ఆయనకు ఎలా పని చేయాలో తెలియకపోతే ఇతరులపై ఆరోపణలు చేయడం సులభంగా ఉంటుందని ఎద్దేవా చేశారు. పదేళ్ల కిందటి ప్రాజెక్టు పనులను

వివరాలు 2లో




# తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలు

- ☛ మే 7 నుంచి 31 వరకు గ్రాండ్ ఫినాలె
- ☛ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా పాల్గొననున్న దేశాలు

**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 27:** మిస్ వరల్డ్ పోటీలు అంటే ప్రపంచంలోనే ఓ అరుదైన, అద్వితీయమైన వేడుక. వివిధ దేశాల నుంచి సుందరీమణులు పాల్గొనే ఈ వేడుకలకు ఈసారి తెలంగాణలోని హైదరాబాద్ వేదిక కానుంది. ప్రపంచమంతా ఆసక్తిగా ఎదురుచూసే

వివరాలు 2లో

# తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

- 3న ఓట్ల లెక్కింపు.. ఫలితాల ప్రకటన



**తొలి అక్షరం/హైదరాబాద్, ఫిబ్రవరి 27:** తెలుగు రాష్ట్రాల్లో ఆరు ఎమ్మెల్సీ స్థానాలకు గురు వారం జరిగిన పోలింగ్ పక్రియ ముగిసింది. ఆంధ్రప్రదేశ్ లో 3, తెలంగాణలో 3 ఎమ్మెల్సీ స్థానాలకు పోలింగ్ జరిగింది. అయితే, సాయ ంత్రం 4 గంటల వరకు క్యూ లైన్లలో ఉన్న వారికి ఓటు వేసే అవకాశం కల్పించారు. ఏపీలో 2 గ్రాడ్యుయేట్, ఒక టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి ఎన్నికలు జరిగాయి. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాలో గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పోలింగ్ సమ యం ముగిసే నాటికి పశ్చిమ గోదావరి జిల్లాలో 65.43 శాతం నమోదు అయినట్లు అధికారులు తెలిపారు. దీంతో పాటు టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో విశాఖపట్నం జిల్లాలో 87.30 శాతం పోలింగ్ నమోదు అయింది. ఎన్‌టీఆర్ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 61.99 శాతం నమోదు అయింది. మరోవైపు, తెలంగాణలోని మూడు ఎమ్మెల్సీ స్థానాల్లో సాయంత్రం 4గంటల వరకు

వివరాలు 2లో



# వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు


- ☛ ఎస్ఎల్‌బీసీ వద్ద ఇంకా వీడని ఉత్కంఠ

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,ఫిబ్రవరి27:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో పేరుకుపోయిన బురదను తొలగించే ప్రక్రియ షురూ అయింది. గురువారం నాడు సహాయక చర్యల్లో భాగంగా ఒక వైపు డీ వాటరింగ్ చేస్తూ, మరో వైపు బురదను లోకో ట్రైన్ ద్వారా బయటికి తీసుకువస్తున్నారు. టీబీఎం మిషన్ సమీపంలో పడి ఉన్న సామాగ్రిని కూడా తరలిస్తున్నారు. ఈ ప్రక్రియ పూర్తి అయితే తప్ప సహాయక చర్యలు చేపట్టే అవకాశం లేదని ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. బురద తొలగించే పనులను నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ సంతోష్, ఎస్పీ వైభవ్ గైక్వాడ్‌లు

వివరాలు 2లో

# మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా..?

- ☛ కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా
- ☛ సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు
- ☛ మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





# వికసిత భారత్ పేరుతో జేబులు గుల్ల

- కేవలం పదిశాతం మాత్రమే ఆదాయం పొందుతున్నారు
- మోడీ తీరుపై ఘాటు
- మల్లికార్జున ఖర్గే విమర్శలు

# తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

- ☛ రాష్ట్ర ప్రాజెక్టులపై అనేకమార్లు కేంద్రానికి నివేదించాం
- ☛ గత పదేళ్లలో కాలయాపన చేసిన బిఆర్ఎస్
- ☛ మంత్రి పొన్నం ప్రభాకర్ సంచలన వ్యాఖ్యలు



**తొలి అక్షరం/సిద్దిపేట,ఫిబ్రవరి27:** తెలంగాణలోని ప్రాజెక్టులు పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిశారని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. గత పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న తమ నాయకుడిని బీఆర్ఎస్ పార్టీ సంప్రదించలేదని రాష్ట్రానికి ఏం కావాలో అడగలేదని.. ప్రధాని వస్తే కేసీఆర్ కలవడంలేదని ఏదేదో చెప్పి కాలం గడిపారని చెప్పారు. తెలంగాణ ప్రాజెక్టుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి ముఖ్యమంత్రి

వివరాలు 2లో

## పనులపై అవగాహన లేక ఇతరులపై నిందలు

(మొదటి పేజీ తరువాయి)

నిపుణులను, ఇంజినీర్లను సంప్రదించకుండానే మొదలుపెట్టారని విమర్శించారు. అదే ఇప్పుడు 8 మంది కార్మికులు టన్నెల్ లోపల చిక్కుకోవడానికి కారణమైంది' అని కేటీఆర్ ఆరోపించారు. కార్మికులు టన్నెల్ చిక్కుకుని ఇన్నిరోజులవుతున్నా ఇప్పటదాకా వారి ఆచూకీ కనిపెట్టలేక పోయారని, వారి బతికున్నారో మరణించారో కూడా ఎవరికీ తెలియదని అన్నారు. రేవంత్ రెడ్డి ఇతరులపై నిందలు వేయడం మానుకుని పనిపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి ప్రవర్తన, మాటతీరు ముఖ్యమంత్రి లాగే ఉండాలని, చవకబారు మంత్రిలా ఉండకూడదని అన్నారు.

## తెలుగు రాష్ట్రాల్లో ముగిసిన ఎమ్మెల్సీ పోలింగ్

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ ముగిసింది. ఉమ్మడి కరీంనగర్- మెదక్-నిజామాబాద్- ఆదిలాబాద్ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానానికి 40.61 శాతం, ఇవే జిల్లాల్లో జరుగుతున్న టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 63.49 శాతం పోలింగ్ నమోదు కాగా, వరంగల్- నల్లగొండ- ఖమ్మం టీచర్ ఎమ్మెల్సీ స్థానానికి 76.35 శాతం పోలింగ్ నమోదు అయినట్లు తెలిపారు. కాగా, వచ్చే నెల 3వ తేదీన తుది ఫలితాలను ఎన్నికల కమిషన్ వెల్లడించనుంది.

## వేగంగా కొనసాగుతున్న బురద తొలగింపు చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

పర్యవేక్షిస్తున్నారు. సొరంగం నుంచి పెద్ద ఎత్తున బురద బయటకు తీస్తున్నారు. లోకో ట్రైన్ వెళ్లి రావడానికి గంట సమయం పడుతుంది. పెద్ద ఎత్తున కూలీలను ఉపయోగించి.. లోపల హిట్యాచి ద్వారా బురదను బయటికి తకలిస్తున్నారు. భారీ యంత్రం సహాయంతో వీటిని తీసి టిప్పర్‌లలో తరలిస్తున్నారు. ఈరోజు మొత్తం ఇదే కార్యక్రమం సాగుతుందని.. బురద తీసాక పరిస్థితిని అంచనా వేసి లోపల చిక్కుకున్న వారిని బయటకు తీసుకురావడం ఎలా అనేదానిపై ఒక ప్రణాళిక సిద్ధం చేస్తామని చెబుతున్నారు. ఒక వైపు బురద తొలగిస్తూనే మరో వైపు టీబిఎం మిషన్‌ను చిన్న చిన్న బాగాలుగా కట్ చేస్తున్నారు. ఈ భాగాలను కూడా వేరుచేసి బయటకు తీస్తున్నారు. ముందుగా రెండుకిలోమీటర్ల వద్ద బురదను క్లియర్ చేస్తున్నారు.

## కృష్ణాజలాల్లో తాగునీటికే ప్రాధాన్యం


**- ఇరు రాష్ట్రాలు జాగ్రత్తగా వాడుకోవాలి**

**- కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయం**

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి27:** తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తూ రెండు రాష్ట్రాల్లో ఉన్న పంటలను దృష్టిలో ఉంచుకొని శ్రీశైలం, నాగార్జునసాగర్‌లో ఉన్న నీటిని జాగ్రత్తగా వాడుకోవాలని కృష్ణానదీ యాజమాన్య బోర్డు సమావేశంలో నిర్ణయించారు. ఛైర్మన్ అతుల్ జైన్ నేతృత్వంలో బోర్డు ప్రత్యేక సమావేశం హైదరాబాద్ జలసౌధలో జరిగింది. తెలంగాణ నీటిపారుదలశాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, ఈఎన్సీ అనిల్ కుమార్, ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, ఈఎన్సీ వెంకటేశ్వరరావు, ఇంజనీర్లు సమావేశానికి హాజరయ్యారు. రెండు జలాశయాల్లో అందుబాటులో ఉన్న నీటిని వినియోగించుకునే విషయమై సమావేశంలో చర్చించారు. మే నెలాఖరు వరకు తమకు 63 టీఎంసీలు కావాలని తెలంగాణ, 55 టీఎంసీలు కావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సీఈల సమావేశం అనంతరం వివరాలు సమర్పించాయి. ప్రస్తుతం రెండు జలాశయాల్లో కనీస వినియోగ మట్టానికి ఎగువన 60 టీఎంసీలకు పైగా నీరు ఉంది. ఉన్న కొద్ది పాటి నీటిని జాగ్రత్తగా వినియోగించుకోవాలని బోర్డు రెండు రాష్ట్రాలకు సూచించింది. తాగునీటికి మొదటి ప్రాధాన్యం ఇవ్వాలని, ఉన్న పంటలను దృష్టిలో పెట్టుకొని మిగిలిన నీటిని ప్రణాళికతో వాడుకోవాలని తెలిపింది. పక్షం రోజులకు ఒకసారి పరిస్థితులను సమీక్షించుకుంటూ ముందుకెళ్లాలని సూచించింది.

## నిర్మాత కేదార్ మృతిపై అనుమానాలు

**తొలి అక్షరం/హైదరాబాద్,ఫిబ్రవరి27:** సినీ నిర్మాత కేదార్ చుట్టూ తెలంగాణ రాజకీయం తిరుగుతోంది.



దుబాయ్‌లో ఉన్న కేదార్ సెలగం శెట్టి అనుమానాస్పద స్థితిలో చనిపోయారు. ఫిబ్రవరి 25న తన ఫ్లాట్‌లో నిద్రలోనే చనిపోయారు కేదార్. దీంతో ఆయన మృతిపై అనుమానాలు రేకెత్తుతున్నాయి. మూడు రోజులైనా కేదార్ మృతదేహం ఇండియాకు తీసుకురాలేదు. కేదార్ మృతిపై అనేక అనుమానాలు రేకెత్తుతున్నాయి. కుటుంబ సభ్యులు కోరితే కేదార్ మృతిపై దర్యాప్తు జరిపిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఇదిలాఉంటే.. గత ఏడాది ర్యాడిసన్ డ్రగ్స్ కేసులో కేదార్ అరెస్ట్ అయ్యారు. ఆనంద్ దేవరకొండ నటించిన గం గం గణెళిశా చిత్రానికి ప్రొడ్యూసర్‌గా వ్యవహరించారు కేదార్. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే షకీల్‌తో కేదార్‌కు అత్యంత సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. షకీల్ సైతం ప్రస్తుతం దుబాయ్‌లోనే ఉంటున్నారు. సెలబ్రిటీలకు, ఇతర రాజకీయ ప్రముఖలకు దుబాయ్‌లో ప్రాపర్టీస్ కొనుగోళ్లు, ఇతర వ్యాపారల్లో మధ్యవర్తిగా కేదార్ వ్యవహరించేవాడని సమాచారం.. ఈ క్రమంలో కేదార్ హఠాన్మరణం.. పలు అనుమానాలకు తావిస్తోంది.

## ప్రాజెక్టులపై పెండింగ్ వివాదాలను పరిష్కరించండి

(మొదటి పేజీ తరువాయి)

పలు సూచనలు చేశారు. ఎమ్మార్ ప్రతినిధులతో జరిగిన తాజా చర్చల సందర్భంగా ఈ వివరాలన్నింటినీ అధికారులు ముఖ్యమంత్రి గారికి నివేదించారు. వివిధ దర్యాప్తు ఏజెన్సీల కేసులు, ఛార్జీషీట్లు, న్యాయపరమైన అంశాలతో ముడిపడి ఉన్నందున ఎమ్మార్ ఒప్పందాల డాక్యుమెంట్లు, కోర్టు కేసుల వివరాలతో పాటు కేంద్ర ప్రభుత్వ సూచనలన్నీ క్షుణ్ణంగా పరిశీలించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారు అధికారులను ఆదేశించారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవహారాన్ని పరిష్కరించేందుకు 2015లో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నేతృత్వంలో ఆనాటి ప్రభుత్వం ఏర్పాటు చేసిన కమిటీకి అదనంగా న్యాయ నిపుణులతో కూడిన మరో కమిటీ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచించారు. న్యాయ వివాదాలను అధ్యయనం చేయడానికి, సామరస్య పూర్వక పరిష్కారం చేసుకోవడానికి యూఏఈ ప్రభుత్వ ఆమోదంతో ఒక లీగల్ ఏజెన్సీని ఏర్పాటు చేస్తామని సంస్థ ప్రతినిధులు చేసిన ప్రతిపాదనను ముఖ్యమంత్రి అమోదించారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసే కమిటీ ఆ ప్రతినిధులతో సంప్రదింపులు జరిపి తదుపరి సూచనలు, సలహాలు అందిస్తుందని చెప్పారు. ఎమ్మార్ ప్రాపర్టీస్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ మహమ్మద్ అలీ రషీద్ అలబ్బర్ నేతృత్వంలో భారత్‌లో యూఏఈ మాజీ రాయబారి డాక్టర్ అహ్మద్ అల్ బన్నా, ఎమ్మార్ గ్రూప్ సీఈవో అమిత్ జైన్, ఆ కంపెనీ ఇంటర్నేషనల్ అఫైర్స్ హెడ్ ముస్తఫా అక్రమ్ ఈ సమావేశంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రితో జరిగిన సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, అడ్వకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డి, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో పాటు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఐక్యత కోసం జరిగిన మహా యజ్ఞం

(మొదటి పేజీ తరువాయి)

భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. భారత్ కొత్త శక్తితో ముందుకుసాగుతోందని, నవ భారత్‌ను నిర్మించే కొత్త శకం వచ్చిందని చెప్పేందుకు ఇదే నిదర్శనం అని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమాన్ని దేనితోనూ పోల్చలేం. త్రివేణి సంగమం నదీ తీరానికి అన్ని కోట్ల మంది ఎలా వచ్చారా? అని యావత్ ప్రపంచం ఆశ్చర్యపోతోంది. ఈ భక్తులెవరికీ అధికారిక ఆహ్వానాలు పంపలేదు. అయినా పవిత్ర సంగమంలో పుణ్యస్నానాల కోసం వారంతా తరలివచ్చారు. నదిలో స్నానమాచరించిన తర్వాత వారి ముఖాల్లో కన్పించిన సంతోషం, సంతృప్తి నేనెప్పటికీ మర్చిపోలేను. చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు చాలామంది వ్యయప్రయాసలకోర్చి కుంభమేళాకు రావడం ఆనందంగా ఉందని మోదీ రాసుకొచ్చారు. ఈసందర్భంగా మహాకుంభమేళాను విజయవంతం చేసిన యూపీ ప్రభుత్వం, సహకరించిన ప్రయాగ్‌రాజ్ ప్రజలు, భక్తులకు మోదీ ధన్యవాదాలు తెలిపారు. 'ఇంతటి పెద్ద కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా నిర్వహించడం అనేది అంత సులువు కాదని తెలుసు. మా పూజల్లో ఏదైనా లోపం ఉంటే క్షమించాలని ఆ గంగా, యమునా, సరస్వతి మాతలను ప్రార్థిస్తున్నా. భగవంతుని స్వరూపాలుగా భావించే భక్తులకు సేవ చేయడంలో ఏదైనా లోపం ఉంటే అందుకు ప్రజలు కూడా క్షమించాలని కోరుతున్నా' అని మోదీ రాసుకొచ్చారు. జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు 45 రోజుల పాటు సాగిన మహా కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తారు. సామాన్య పౌరులతో పాటు పలువురు రాజకీయ, సినీ రంగాలకు చెందిన ప్రముఖులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఫిబ్రవరి 10, ప్రధాని మోదీ ఫిబ్రవరి 5న కుంభమేళాను సందర్శించి పుణ్యస్నానం చేశారు.

## మెట్రోను అడ్డుకున్నట్లు రుజువు చేస్తారా..?

- **కేంద్రాన్ని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారా**
- **సిఎం రేవంత్ స్థాయిని మరిచి విమర్శలు**
- **మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** ఎవరిని అడిగి ఎన్నికల హామీలు ఇచ్చారు...ఎవరిని మీరు విమర్శిస్తున్నారని సిఎం రేవంత్ రెడ్డిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. మెట్రో రెండోదశను అడ్డుకున్నట్లు రుజువులు చూపాలని సవాల్ చేశారు. విస్తరణకు పైసా లేకున్నా పనులు ఎలా చేపడతారని కూడా ఎదురు ప్రశ్నించారు. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి చేసిన విమర్శలపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ఘాటుగా స్పందించారు. తాను ఏదైనా ప్రాజెక్టును అడ్డుకున్నట్లు నిరూపించాలని సవాల్ విసిరారు. హైదరాబాద్ మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డి అడ్డుకున్నారని రేవంత్ వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో దిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. సీఎంగా ఉన్న వ్యక్తి అవగాహనా రాహిత్యంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి తెలంగాణకి సీఎం కావడం రాష్ట్ర ప్రజల దురదృష్టం. కేంద్ర ప్రభుత్వానికి ఒక విధానం ఉంటుంది.. దానికి అనుగుణంగానే వ్యవహరిస్తారు. రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయాలకు పాల్పడుతూ దుందుడుకుగా వ్యవహరిస్తున్నారు. కేంద్రం నుంచి డబ్బులు తెచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తానని ఎన్నికల్లో చెప్పారా?' అని కిషన్‌రెడ్డి నిలదీశారు. తెలంగాణకు సిఎం రేవంతా లేక తానా అని ప్రశ్నించారు. ప్రధాని మోడీ నాయకత్వంలో మైనింగ్‌లో అనేక సంస్కరణలు తీసుకొచ్చామని కేంద్ర గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి చెప్పారు. గనుల శాఖలో నూతన పాలసీ తీసుకొచ్చామని.. 12 ఖనిజాల రాయల్టీని పెంచామని తెలిపారు. ఈ ఏడాది జీఎస్ఐ 448 ప్రాజెక్టుల్లో గనుల అన్వేషణ చేపట్టిందని పేర్కొన్నారు. గనుల అన్వేషణలో ప్రైవేట్ రంగాన్ని కూడా భాగస్వామ్యం చేస్తున్నామని.. ఇందులో భాగంగానే ఈ ఏడాది 12 ప్రైవేట్ కంపెనీలు గనుల అన్వేషణలో భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఆఫ్ షోర్ ఏరియాలో ఖనిజాల ఉత్పత్తిని పెంచుతున్నామన్నారు. పలు ఆఫ్ షోర్ మినరల్స్ గుర్తించి వేలం వేయబోతున్నామన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి 103 బ్లాకుల గనులను వేలం వేశాయని.. ఈ వేలం ప్రక్రియలో 14 రాష్ట్రాలు భాగస్వామ్యం అయ్యాయని తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్??పై దృష్టి పెట్టామని పేర్కొన్నారు. మెట్రో రెండోదశ ప్రాజెక్టును కేంద్ర క్యాబినెట్ వద్దకు వెళ్లకుండా కిషన్‌రెడ్డే అడ్డుకున్నారు. తన మిత్రుడు కేసీఆర్ పదేళ్లలో చేయని పని ఇప్పుడు చేస్తే రేవంత్‌రెడ్డికి పేరొస్తుందనే అలా చేశారని రేవంత్ ఆరోపించారు. నాకు రాష్ట్ర ప్రయోజనాల కంటే పేరు ముఖ్యం కాదు. కావాలంటే అనుమతులు, నిధులు తెప్పించి ఆ పేరును కిషన్‌రెడ్డినే తెచ్చుకోమనండి. నేను కూడా ఆయన పేరే ఊరూరా ప్రచారం చేస్తా. సన్మానం చేసి గండపెండేరం తొడుగుతా. తెలంగాణ అభివృద్ధికి అవసరమైన 5 ప్రాజెక్టులకు సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్రమోదీకి విన్నవించాం. వాటికి అనుమతులు, నిధులు తీసుకురావాల్సిన బాధ్యత కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లదే. లేకపోతే వారిద్దరూ గుజరాత్‌కో.. ఇంకో రాష్ట్రానికో వెళ్లిపోవాలి. తెలంగాణలో వారికి తిండి దండగ' అంటూ సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దీనికి కిషన్ రెడ్డి ఘాటుగా బదులిచ్చారు.

## తెలంగాణ ప్రాజెక్టుల బాధ్యత కిషన్ రెడ్డిదే

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎంపీలు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని చాలాసార్లు కలిసి అడిగామని గుర్తుచేశారు. ఫెడరల్ వ్యవస్థలో రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం అనే సంబంధాల దృష్ట్యా రాష్ట్రానికి అవసరమైన అన్ని ప్రాజెక్టులు అడుగుతున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా గురువారం హుస్నాబాద్ టౌన్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఓటు హక్కును మంత్రి పొన్నం ప్రభాకర్ దంపతులు వినియోగించు కున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... రాష్ట్రానికి రావాల్సిన ఏ ప్రాజెక్టు రాకపోయినా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి బాధ్యత వహించాల్సి ఉంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇప్పటి వరకు మెట్రో మలిదశ , మూసీ, ఓఆర్ఓఆర్, ట్రిపుల్ ఆర్ , హైదరాబాద్ తాగునీటి సమస్య ఇతర కార్యక్రమాలకు సంబంధించి ఉపాధి అవకాశాలు మెరుగుపడే అంశాలకు సంబంధించి అనేకమైన ప్రాజెక్టులు కేంద్రానికి సమర్పించామని తెలిపారు. కేంద్రం తెలంగాణ రాష్ట్ర విభజనకు సంబంధించిన హామీలు నెరవేర్చాల్సి ఉందని అన్నారు. కిషన్ రెడ్డి రాష్ట్రానికి నిధులు తేకపోతే బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ వేరు కాదని గమనించాల్సి వస్తోందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ఢిల్లీలో దోస్తీ గల్లీలో కుస్తీ అని ముందు నుంచి చెబుతున్నామన్నారు. తెలంగాణ ప్రభుత్వం దేశానికి రోల్ మోడల్‌గా తీసుకున్న కుల సర్వేపై మొదటి వారంలో శాసన సభలో చట్టం చేసి రాజకీయ విద్యా, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు చేసే తీర్మానాన్ని చేశామని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కేంద్రం ఎప్పుడైతే ఈబీసీకి సంబంధించి షెడ్యూల్లో మార్చుకున్నారో అదేవిధంగా దీనిని కూడా దాని మాదిరిగానే మార్చాల్సిందేనని.. రాజకీయ కారణం చూపిస్తే సరిపోదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గుజరాత్‌లో ప్రధాని మోదీ స్టేట్మెంట్ ఉంది దాని మాదిరిగానే రిజర్వేషన్లు ఇస్తున్నామని అన్నారు. కొంతమంది నేతలు తప్పుడు ప్రచారాలు చేసి మత పరమైన పబ్బం గడుపుతున్నారని మండిపడ్డారు. పాకిస్తాన్ – ఇండియా అంటూ నేతలు రెచ్చగొడుతున్నాని ధ్వజమెత్తారు. తమకు తెలంగాణ ప్రయోజనాలు ప్రజల అభివృద్ధి ముఖ్యమని స్పష్టం చేశారు. తమిళనాడులోఎన్ని రాజకీయ విభేదాలు ఉన్న అభివృద్ధి ప్రయోజనాలు విషయంలో అందరూ ఒక్క మాట మీదనే ఉంటారని చెప్పారు. తెలంగాణకు సంబంధించిన ప్రయోజనాల విషయంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీతో కేంద్రంలో ఉన్న బీజేపీ కలిసి వచ్చి పెద్దన్న పాత్ర పోషించి నిధులు కేటాయించే ప్రయత్నం చేయాలని కోరారు. అది కేంద్ర ప్రభుత్వం బాధ్యతని.. లేదంటే తెలంగాణ కాంగ్రెస్ నాయకత్వం చూస్తూ ఊరుకోదని హెచ్చరించారు. మాజీ మంత్రి కేటీఆర్ మాటలు వింటే నవ్వువస్తోందని విమర్శించారు. ఢిల్లీలో కాంగ్రెస్ ఓడిపోతే ట్వీట్ చేస్తున్నారు.. పంటలు ఎండిపోతే ట్వీట్ చేస్తున్నారని చెప్పారు. తమ ప్రభుత్వం తాగు, సాగు నీటికి చర్యలు తీసుకుంటుందని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## తెలంగాణలో మిస్‌వరల్డ్ పోటీలు

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ అందాల పోటీలకు హైదరాబాద్ ఆతిథ్యమివ్వడం అనే మాట వింటుంటేనే హైదరాబాద్ జోష్ పెంచుతుంది. ఒక్కసారి ప్రపంచం దేశాలన్ని హైదాబాద్ వైపు చూపుతిప్పుకునే ఆ రోజు అతి చేరువలోనే ఉంది. ఈ ఏడాది ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ పోటీలకు హైదరాబాద్‌లో చెయ్యాలని నిర్వాహకులు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారు. దీంతో 72వ మిస్ వరల్డ్ పోటీలకు తెలంగాణ ఆతిథ్యం ఇవ్వనున్నది. చారిత్రక, వారసత్వ సంపదను ప్రపంచానికి చాటడానికి తెలంగాణకు ఇదొక గొప్ప అవకాశం కానుంది. తెలంగాణ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటేందుకు అరుదైన ఘట్టం కానుంది. ఈ ఏడాది అందాల పోటీలకు అనువైన ప్రదేశంగా తెలంగాణను ఎంచుకోవడం, అందులోనూ హైదరాబాద్ వంటి మహానగరం ఈ వేడుకులకు సిద్ధమవ్వడం ఈ ప్రభుత్వంలో జరిగే ఓ అద్వితీయం వేడుకగా చెప్పవచ్చు. ఈ ఏడాది మేనెలలో నాలుగు వారాల పాటు జరిగే ఈ పోటీల ప్రారంభ, ముగింపు వేడుకలతోపాటు గ్రాండ్ ఫినాలేను సైతం హైదరాబాద్‌లో నిర్వహించనున్నారు. ప్రతిష్టాత్మక మిస్ వరల్డ్ ఫెస్టివల్‌లో 120కి పైగా దేశాలు పాల్గొంటాయి. బ్యూటీ విత్ ఎ పర్పస్ అనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ మిస్ వరల్డ్ అందాల పోటీల్లో పాల్గొనే దేశ విదేశాల ప్రతినిధులకు తెలంగాణ స్వాగతం పలకబోతుంది. మే 7 నుంచి ఈ అందాల పోటీలు ప్రారంభం కానున్నాయి. మే 31న గ్రాండ్ ఫినాలే ఉంటుంది. ప్రస్తుత మిస్ వరల్డ్ తర్వాత అందాల సుందరి కిరీటాన్ని ఎవరు ధరిస్తారో గ్రాండ్ ఫినాలే రోజు తేలనుంది. గతంలో న్యూఢిల్లీ, ముంబైలో ప్రపంచ సుందరి పోటీలు నిర్వహించారు. 71వ ఎడిషన్ ముంబైలోనే జరిగింది. ప్రపంచంలోనే అత్యుత్తమ మౌలిక సదుపాయాలున్న హైదరాబాద్ ఇప్పటికే పలు అంతర్జాతీయ వేడుకలకు వేదికైంది. ఐటీ, ఫార్మాసూటికల్, రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో దూసుకెళ్తున్న తెలంగాణకు ఈ అవకాశం దక్కడం నిజంగా గర్వించదగ్గ విషయమే. తెలంగాణను పర్యాటకంగా ప్రపంచ పటంలో నిలబెట్టేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలు ఇప్పటికే సిద్ధం చేసినట్లు సమాచారం. తెలంగాణ జరూర్ ఆనా నినాదంతో టూరిజం శాఖ దేశ విదేశీ పర్యాటకులను ఇప్పటికే ఆహ్వానాలు పంపుతోంది. గొప్ప చేనేత వారసత్వం, అద్భుతమైన పర్యాటక ప్రదేశాలు, అరుదైన వంటకాలు, విభిన్నమైన కళా వారతస్వమున్న తెలంగాణలో మిస్ వరల్డ్ పోటీలను స్వాగతిస్తున్నామని.. మిస్ వరల్డ్ లిమిటెడ్ ఛైర్మెన్, సీఈఓ జూలియా మోర్లీ, తెలంగాణ పర్యాటక శాఖ కార్యదర్శి స్మితా సబర్వాల్ తాజాగా ఓ అధికారిక ప్రకటన విడుదల చేసారు. మిస్ ఇండియా పోటీలు అంటేనే సుందరీమణుల అలరిస్తారు. అందులోనూ మిస్ వరల్డ్ పోటీలు అంటే ఇంక మాటల్లో చెప్పక్కర్లేదు. ఎంత ఆహ్లాదంగా ఉంటుంతో, అంతే స్థాయిలో వివిధ దేశాల యువతుల మధ్య గట్టిపోటీ కూడా సర్వసాధారణం. ఈ పోటీల వేదికగా హైదరాబాద్ బ్రాండ్ వాల్యూని మరింత పెంచడంతోపాటు, ప్రపందేశాల ప్రతినిధులను ఆకట్టుకునేందుకు పక్కా ప్రణాళికలు సిద్ధం చేసింది తెలంగాణ ప్రభుత్వం.

## వికసిత భారత్ పేరుతో జేబులు గుల్ల

- **కేవలం పదిశాతం మాత్రమే ఆదాయం పొందుతున్నారు**
- **మోడీ తీరుపై ఘాటు మల్లికార్జున ఖర్గే విమర్శలు**



**తొలి అక్షరం/న్యూఢిల్లీ,ఫిబ్రవరి27:** ప్రధాని మోదీ చెబుతున్న వికసిత్ భారత్ ద్వారా దేశ ప్రజల జేబులు ఖాళీ అవుతున్నాయని కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎద్దేవా చేశారు. మాటలుతప్ప ఆచరణలో కానరావడం లేదని అన్నారు. ఈమేరకు కేంద్రంలోని మోదీ సర్కార్‌పై మల్లికార్జున ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. కొందరు సంపన్నుల ఖజానాను నింపుతోందని ఆరోపించారు. ఖర్చు చేసేందుకు కోట్లాది మంది ప్రజల వద్ద అదనపు ఆదాయం లేదన్నారు. భారత్ సుంకాలు, వాణిజ్య అడ్డంకులను ఎదుర్కొంటోందని ఖర్గే వ్యాఖ్యానించారు. మోదీజీ..ఖర్చు చేయడానికి కోట్లాది భారతీయులకు అదనపు ఆదాయం లేదు. దేశ జీడీపీలో 60శాతం ప్రజలు ఖర్చు చేయడంపైనే ఆధారపడి ఉంది. కానీ, దేశంలో 10 శాతం మంది మాత్రమే ఆర్థిక వృద్ధి, వినియోగాన్ని పెంచుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా భారత్ సుంకాలతో పోరాడుతోంది. వాణిజ్యంలోనూ అడ్డంకులున్నాయి. నిరుద్యోగం ఊబిలో యువత చిక్కుకుపోయింది. ద్రవ్యోల్బణం పీడిస్తోంది. కేంద్రం ప్రవేశపెట్టిన బ్జడెట్‌లో సామాన్యులకు ఎలాంటి ప్రయోజనాలు దక్కలేదు. మీరు చెబుతున్న వికసిత్ భారత్ సాధారణ ప్రజల జేబులను ఖాళీ చేస్తోంది. కొందమంది సంపన్నుల ఖజానా నింపుతోందని మల్లికార్జున ఖర్గే విమర్శలు చేశారు.

## ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లనీయకుండా హరీశ్‌రావును అడ్డుకున్న పోలీసులు

**తొలి అక్షరం/మహబూబ్‌నగర్,ఫిబ్రవరి27:** ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టు వద్దకు మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, బీరం హర్షవర్ధన్ రెడ్డితో పాటు పలువురు నేతలు చేరుకున్నారు. అయితే సొరంగంలోకి వెళ్లనీయకుండా హరీశ్‌రావు బృందాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో హరీశ్‌రావు, ఇతర నాయకులు రోడ్డుపైనే బైఠాయించిన నిరసన తెలిపారు. పోలీసుల తీరుపై హరీశ్‌రావు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎస్-ఎల్‌బీసీ ప్రమాద ఘటనను పరిశీలించేందుకు మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు మహబూబ్‌నగర్, నల్లగొండ జిల్లాలకు చెందిన బీఆర్ఎస్ నేతలు హైదరాబాద్ నుంచి గురువారం బయల్దేరిన సంగతి తెలిసిందే. కల్వకుర్తిలో బీఆర్ఎస్ నేతలతో కలిసి హరీశ్‌రావు టీ తాగారు. అనంతరం అక్కడ్నుంచి నేరుగా ఎస్ఎల్బీసీ సొరంగం వద్దకు చేరుకున్నప్పటికీ.. లోపలికి పోలీసులు అనుమతించడం లేదు. భారీగా పోలీసులు మోహరించారు. మీడియాపై కూడా పోలీసులు ఆంక్షలు విధించారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి గెలుపు ఖాయం






**తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 27:** ఉమ్మడి వరంగల్ నల్లగొండ ఖమ్మం పి ఆర్ టి యు టి ఎస్ అధికారిక ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటుతోనే విజయం సాధించబోతున్నారని పి ఆర్ టి యు టి ఎస్ నరసింహుల పేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ ఆశభావం వ్యక్తం చేసారు.ఎమ్మెల్సీ అయిన వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులు, సిపిఎస్ రద్దు, హెల్త్ కార్డులు మంజూరు చేస్తారని తెలియజేశారు. మండల శాఖ ప్రధాన కార్యదర్శి కొండ సంజీవ, రాష్ట్ర బాధ్యులు కొండ్రెడ్డి శ్రీనివాసరెడ్డి, ఓ. వెంకటయ్య జిల్లా బాధ్యులు వెంకట్ రెడ్డి నాగేష్ మండల బాధ్యులు టీ. మహిపాల్,పసునూరి శ్రీను, కే కరుణాకర్ పాల్గొన్నారు.

## మహిళల అభివృద్దే ప్రభుత్వ ధ్యేయం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- బుగ్గోనిగూడా గ్రామంలో డ్వాక్రా మహిళ భవనానికి భూమి పూజ



**తొలి అక్షరం/నందిగామ, ఫిబ్రవరి27:** రంగారెడ్డి జిల్లా,నందిగామ మండల పరిధిలోని బుగ్గోనీగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుగ్గ సాలయ్య, బుగ్గ నరసింహ, బుగ్గ శ్రావణ్ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎంపీపీ శివ శంకర్ గౌడ్ హాజరై 10 లక్షల నిధులతో మహిళా డ్వాక్రా భవనానికి భూమి పూజ నిర్వహించారు బుగ్గ నరేష్ గుల్ల రామచంద్ర బుగ్గ శ్రీనివాస్ బుగ్గ యాదయ్య బుగ్గ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక ట్రాక్టర్ పట్టివేత, ఇద్దరిపై కేసు నమోదు: ఎస్సై చిర్ర రమేష్ బాబు..

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 27:** ఎలాంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న ఇసుక ట్రాక్టర్లు పట్టివేసిన సంఘటన నెల్లికుదురు మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై చిర్ర రమేష్ బాబు తెలిపిన వివరాల ప్రకారం నెల్లికుదురు మండల కేంద్రంలో ఉదయం పెట్రోలింగ్ చేయుచుండగా పెట్రోలింగ్ చేయు చుండగా నెల్లికుదురు ఎస్సీ కాలనీ వద్దకు వెళ్ళే సరికి ఎదురుగా ఒక ట్రాక్టర్ వస్తుండగా ట్రాక్టర్ ను తనిఖీ చేయగా ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా నడుపు తున్నట్లు వెల్లడైందని,ఇసుక ట్రాక్టర్ డ్రైవరు గుణిగంటి ఉమేష్, ట్రాక్టర్ యజమాని కర్నే సాయి,లపై కేసు నమోదు చెయ్యనైనదన్నారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగు తుందని హెచ్చరించారు.



# పార్టీకోసం జీవి తాన్ని ధారపోసి" భరత్ బాబు"కు ఎమ్మెల్సీ ఇవ్వాల్సిందే ..!!

- కాంగ్రెస్ రాష్ట్ర నేత పెరు పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్..

**తొలి అక్షరం/నెల్లికుదురు, ఫిబ్రవరి 27:** కాంగ్రెస్ పార్టీ కోసం తన జీవితాన్ని సర్వస్వం ధారబోసిన, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డికి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వావలసిందేనని తెలంగాణ ప్రదేశ్ కిసాన్ కాంగ్రెస్ కో ఆర్డినేటర్ పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ దశాబ్ద కాలంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతున్న కుటుంబం జిల్లా లో ఏదన్నా వుంది అంటే, అది జెన్నారెడ్డి కుటుంబంకష్ట కాలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకి అండగా వుంటూ కష్టం వచ్చింది అని ఎవరు తలుపు తట్టిన నేనున్న అంటూ జిల్లాలోని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో మహబూబాబాద్ జిల్లా పరిధిలోని 5





గురు ఎమ్మెల్యేలకు అత్యధిక మెజార్టీని ఇచ్చిన భరత్ చందర్ రెడ్డి ఎమ్మెల్యే కోటాలోని ఎమ్మెల్సీ పదవి ఇవ్వాలని గత మూడు పర్యాయాలు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఎన్నికల బరిలో నిలబడి అన్ని విధాలుగా నష్టాన్ని చవిచూసిన పార్టీ కోసం, పదవి ఉన్నా లేకున్నా, జిల్లాలో నేను ఉన్నానంటూ ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకున్న ఘనత జనారెడ్డి భరత్ చందర్ రెడ్డికే దక్కుతుందని, ఇట్టి విషయాన్ని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం గుర్తించవలసిన అవసరం భరత్ చందర్ రెడ్డి ఏనాడు పదవి కోసం పనిచేయలేదని పార్టీ చేశాడనేది జగమెరిగిన సత్యం అధిష్టానం భరత్ చందర్ రెడ్డి చేసిన సేవలను గుర్తించి ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ఇవ్వవలసిన అవసరం ఉందన్నారు. భరత్ చందర్ రెడ్డి కి ఎమ్మెల్సీ ఇచ్చిన ఎడల జిల్లా వ్యాప్తంగా కార్యకర్తలు నాయకులు మరింత ఉత్సాహంగా వచ్చే స్థానిక ఎన్నికల్లో పనిచేయడానికి సిద్ధంగా ఉన్నారని విషయం అధిష్టానం గుర్తించా లన్నారు.ఏఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ,పీసీసీ అధ్యక్షులు, మహేష్ కుమార్ గౌడ్,రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చొరో తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు.

# ఘనంగా కోనాపురం శ్రీ లక్ష్మి నరసింహాస్వామి గుట్టపై మహాశివరాత్రి ఉత్సవాలు

- ఉత్సవాల్లో గుడి నిర్మాణంలో భాగంగా పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించిన గ్రామస్తులు.
- సాంస్కృతిక కార్యక్రమాలలో భక్తి పాటలకు నృత్యం వేస్తూ అలరించిన చిన్నారులు...

**తొలి అక్షరం/ఫిబ్రవరి 27 (చెన్నారావుపేట):** చెన్నారావుపేట మండల కేంద్రంలో ని కోనాపురం గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహాస్వామి దేవాలయ గుట్టపై బుధవారం ఘనంగా మహాశివరాత్రి ఉత్సవాలు నిర్వహించారు ఇందులో భాగంగా గుడి నిర్మాణంలో పలుమార్లు తన దాతృత్వాన్ని చాటుకున్న ఏడ్ల నరేందర్ రెడ్డిని సత్కరించారు.గుడి నిర్మాణ సమయంలో నీటి సప్లై చేయడానికి మోటార్,పైపులు మరియు గర్భగుడిలోని టైల్స్ లను అందించడంతోపాటు భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు గ్రామస్తులకు నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా






ఉదయం నుండే వేదమంత్రాలతో రుద్ర హెూమాలు, సాయంత్రం వచ్చిన భక్తులచే లింగభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. జాగారాలతో వచ్చినటువంటి భక్తులకు అల్పాహారాన్ని అందించడంతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షించడానికి ఎల్ఈడి ప్రొజెక్టర్ ఏర్పాటు చేశారు.ఈ ఉత్సవాలలో భాగంగా చిన్నపిల్లలు నాట్యాలు వేస్తూ వచ్చినటువంటి భక్తులను మరియు గ్రామస్తులను అలరించారు.సంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వారిని దేవాలయ కమిటీ మరియు గ్రామస్తులు అభినందించారు. వచ్చే నెలలో శ్రీ లక్ష్మీనరసింహాస్వామి జాతర రానున్న నేపథ్యంలో గుడి నిర్మాణం, భక్తులకు కావలసిన ఏర్పాట్లకు దాతలను ఆహ్వానిస్తున్నట్లు దేవాలయ కమిటీ తెలిపింది.గుడి నిర్మాణాన్ని ఈ దశ వరకు తీసుకువచ్చిన దాతలు అందరికీ శ్రీ లక్ష్మీనరసింహాస్వామి అనుగ్రహం ఎల్లవేళలా ఉండాలని ఆలయ అర్చకులు శివకృష్ణచార్యులు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ సభ్యులు ఉప్పుల రఘుపతి,మండల అనిల్, గంధం నాగరాజు,హనుమాన్ల మల్లేశం,రాధారపు కుమారస్వామి, శివభక్తులు,గ్రామ నాయకులు, కుల పెద్దలు, మహిళలు,చుట్టుపక్క గ్రామాల ప్రజలు,యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ పురస్కారం అందుకున్న బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, కానిస్టేబుల్ కన్నె రాజు

**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 27:** హనుమకొండ, బాలసముద్రం, హయగ్రీవాచారి మైదానంలో ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి ఆధ్వర్యంలో కళా రాజధాని, చారిత్రక ఓరుగల్లు కేంద్రంగా ఆధ్యాత్మిక, సంస్కృతిక, కాకతీయ కళవైభవాలను ప్రోత్సహించాలనే ముఖ్య ఉద్దేశంతో గత 5 సంవత్సరాలుగా మహాశివరాత్రి పర్వదినాన ఆధ్యాత్మిక సంస్కృతిక సమ్మేళనంలో కాకతీయ సామ్రాజ్యం, శివ తత్వానికి ప్రతీక, ప్రతిష్టాత్మకమైన "కాకతీయ పురస్కారం" ను వివిధ రంగాలలో ప్రతిభను కనపరుస్తూ, సమాజంలో ఆదర్శంగా ఉంటూ, స్ఫూర్తి నింపుతూ మన ఓరుగల్లు వైభవాన్ని, తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను విశ్వవ్యాప్తం చేస్తున్న వారికి " కాకతీయ పురస్కారం " పేరు మీద అవార్డ్స్ అందిస్తున్నారు. వరంగల్ జిల్లా, ఖానాపురం మండలం, రాగంపేట గ్రామానికి చెందిన కన్నె కుమారస్వామి – రమనీల దంపతుల పెద్ద కుమారుడు వరంగల్ పోలీస్ కమిషనరేట్ లో సిటీ ఆర్మ్డ్ రిజర్వు (ఏ.ఆర్) పోలీస్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు). గత 20 సంవత్సరాలుగా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ స్వయంగా 36సార్లు రక్తదానం చేయడం, తలసేమియా చిన్నారుల కోసం 64 రక్తదాన శిబిరాలు ఏర్పాటు చేయడం, ఇప్పటి వరకు అత్యవసర సమయంలో ఉన్న వారికి 17,834 మందికి ఉచితంగా రక్తం అందించడం, 5రాష్ట్రాలలో రక్తదాన పై అవగాహన కల్పించడం, దీనితోపాటు అన్నదానం, అవయవదానం, విద్యాదానం, హరితహారం, స్వచ్ఛ – భారత్, కరోనా (కోవిడ్ – 19) కష్టకాలంలో 235 మందికి ప్లాస్మాదానం చేయడం, వృద్ధాశ్రమలకు ఆర్థిక సహాయం, జాతీయస్థాయి స్విమ్మింగ్ క్రీడలలో పాల్గొని, 2009 సంవత్సరంలో స్పోర్ట్స్ కోటాలో పోలీస్ కానిస్టేబుల్ గా ఉద్యోగం సాధించి, పోలీస్ శాఖలో ఉద్యోగం చేస్తూనే, రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడలు స్విమ్మింగ్ విభాగంలో 7 పతకాలు సాధించడం జరిగింది. నాకు సామాజిక సేవా , క్రీడా విభాగంలో ఈ పురస్కారం రావడం జరిగింది. ముఖ్య అతిథులుగా వచ్చిన మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, మాజీ మంత్రి సత్యవతి రాథోడ్, మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి చేతుల మీదుగా " కాకతీయ పురస్కారం – 2025 " ను ప్రత్యేకంగా నా యొక్క భార్య " కన్నె మమత " తో ఈ అవార్డును అందుకోవడం జరిగింది. ఇంత అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఇండస్ ఫౌండేషన్ వరంగల్ చైర్మన్, ఫౌండర్ ఏనుగుల రాకేష్ రెడ్డి, పురుషోత్తంకు, ఇండస్ ఫౌండేషన్ టీం సభ్యులందరికీ ప్రత్యేక అభినందనలు. అదేవిధంగా నాకు అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తూ, ప్రోత్సహిస్తున్న నా యొక్క కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు, నా యొక్క గురువులకు, వరంగల్ పోలీస్ శాఖ వారికి, రక్తదాతలకు, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ సభ్యులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

## ఎమ్మెల్సీ ఓటింగ్ పెరుగుదలకు నర్సంపేట పట్టణ బిజెపి శ్రేణుల ఆరాటం

- కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసిన నాయకులు





**తొలి అక్షరం/ఫిబ్రవరి 27 (నర్సంపేట):** నర్సంపేట పట్టణంలోని వరంగల్, నల్గొండ,ఖమ్మం,ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియలో వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నర్సంపేట పట్టణ పోలింగ్ కేంద్రాల వద్ద టిపియూఎస్ బిజెపి శ్రేణులను కలిసి ఓటింగ్ శాతాన్ని తెలుసుకుని జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్నం 12 గంటల వరకు 46.81% ఓటింగ్ నమోదు కాగా,వందశాతం ఓటింగ్ పెంచే విధంగా కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేసిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్చార్జిలు కట్ల రామచందర్ రెడ్డి మరియు గుడిపూడి రాధాకృష్ణ, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ జిల్లా కార్యవర్గ సభ్యులు పొదిల్లా రామచందర్, గంగిడి మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు కొంపెల్లి రాజేందర్, ఠాకూర్ రవీందర్ సింగ్( చిన్న ), బీజేవైఎం నియోజకవర్గం నాయకులు జూలూరి మనీష్ గౌడ్,మహిళా మోర్చా అధ్యక్షు రాలు మార్త సంధ్యారాణి, బాల్నే జగన్,నర్సంపేట పట్టణ బిజెపి నాయకులు కాసుల నాగేంద్రబాబు ఠాకూర్ విజయ్ సింగ్,రాము, మదన్, పొనుగోటి రవీంద్రచారి, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, పోలు సత్యం, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కిసాన్ పరివార్ కుటుంబ సభ్యుడి బర్త్డే వేడుకలు

- హాజరైన కిసాన్ పరివార్ వివిధ మండలాల కోఆర్డినేటర్లు

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 27:** మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలో కిసాన్ పరివార్ మరిపెడ మండల కోఆర్డినేటర్ వెంకన్న కుమారుడు సాగర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. కిసాన్ పరివార్ డోర్నకల్ నియోజకవర్గ మండల కోఆర్డినేటర్లు వారికి శుభాకాంక్షలు తెలిపి ఇలాంటి జన్మదిన వేడుకలు ఇంకెన్నో జరుపుకోవాలని మంచి ఉన్నత స్థాయికి రావాలి అని సుఖశాంతులతో ఉండాలని, ఉన్నత శిఖరాలకు ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం అన్నారు ఈ జన్మదిన వేడుకల్లో మండల కోఆర్డినేటర్లు బానోతు విష్ణు నాయక్,గుగులోతు శివవర్మ నాయక్,వెంటేశ్వర్లు,రవి నాయక్, రామూర్తి నాయక్, వెంకటరత్నం, కళ్యాణ్ పాల్గొన్నారు



# అల్వాల గ్రామంలో బండలాగుడు పోటీలు

- ప్రతి సంవత్సరం శివరాత్రి మరుసటి రోజు పోటీల నిర్వహణ
- కేశంపేట మండలం అల్వాల గ్రామంలో ఆనవాయితీగా వస్తున్న ఆచారం
- బండలాగుడు పోటీల్లో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి
- బండలాగుడు పోటీలో పాల్గొన్న బసవన్నలకు ప్రత్యేక పూజలు





**తొలి అక్షరం/కేశంపేట, ఫిబ్రవరి27:** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కేశంపేట మండలంలోని అల్వాల గ్రామంలో ప్రతి సంవత్సరం శివరాత్రి మరుసటి రోజు అట్టహాసంగా బండలాగుడు పోటీలను నిర్వహిస్తారు. బండలాగుడు పోటీలను పూర్వకాలం నుంచి ఆనవాయితీగా జరిపిస్తున్నారు అల్వాల గ్రామస్తులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా బసవన్నలకు పూజలు చేసి భారీ బండలాగుడు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ బండలాగుడు కార్యక్రమంలో పాల్గొన్న విజేతలకు నగదు పురస్కారం కూడా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో కేశంపేట మాజీ జెడ్పిటిసి మరియు రంగారెడ్డి జిల్లా స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మాజీ చైర్ పర్సన్ తాండ్ర విశాల శ్రవణ్ రెడ్డి పాల్గొన్నారు. ఆమె బండలాగుడు పోటీలో పాల్గొన్న బసవన్నలకు ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి కార్యక్రమాన్ని మొదలుపెట్టారు. ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ పూర్వకాలం నుంచి ఆనవాయితీగా వస్తున్న ఆచార వ్యవహారాలను గౌరవించడం మన సంప్రదాయం అనాదిగా మనది వ్యవసాయంపై ఆధారపడిన జీవనశైలి అందులోనూ పశుసంపదకు పూజిస్తూ ఆవులు ఎద్దులు వాటి సంరక్షణను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాం. అవి కూడా మన జీవితాల్లో ఒక భాగస్వామిగా చూస్తూ ఉంటాం. ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కో విధంగా వాటిని పూజిస్తూ ఉంటాం కొన్ని ప్రాంతాల్లో ఏరువాక పౌర్ణమి రోజున ఎద్దులను చక్కగా అలంకరించి వాటికి రంగులు వేసి ఇంట్లో తీపి వంటలు చేసి వాటికి తినిపించడం ఒక సాంప్రదాయమైతే అదేవిధంగా కొన్ని ప్రాంతాల్లో ఇలా బండలాగుడు పోటీలకు బసవన్నలను తయారుచేసి సరదాగా పోటీలను నిర్వహిస్తుంటారు. ప్రాంతాలు ఏవైనా భాషలు ఏవైనా మూగజీవాలను ప్రేమించి వాటిని ఆక్కును చేర్చుకోవడమే మన సాంప్రదాయం అని అన్నారు.

# కార్యకర్తలను కంటికి రెప్పలా కాపడుకుంటాం..!!

- మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం..
- మాజీ వైస్ ఎంపీపీ జెల్ల వెంకటేష్.కాంగ్రెస్ నేత చెన్నబోయిన శ్రీనివాస్..



**తొలి అక్షరం/నెల్లికుదురు ఫిబ్రవరి27:** ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామని మాజీవైస్ ఎంపిపి జెల్లా వెంకటేష్, కాంగ్రెస్ నేత చిన్నబోయిన శ్రీనివాస్ కుటుంబానికి భరోసాని చ్చారు. గురువారం మండలంలోని రాజుల కొత్తపెల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త పిట్టల యాకయ్య తండ్రి ఇటీవల పరమాపదించగా కాంగ్రెస్ పార్టీ నాయకులు పే పెరుమాండ్ల రాజ్ గౌడ్ కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కుటుంబం అధైర్యం చెందకుండా మనోధైర్యంతో ఉండాలనన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని కుటుంబాన్ని పరామర్శించినవారిలో తొర్రూరుఏఎంసి డైరెక్టర్ తూళ్ళ నరేందర్ ,గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, సీనియర్ నాయకులు మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ రెడ్డి,పేరుమాండ్ల మల్లేశం గౌడ్ ,దేగల మల్లయ్య, వేణు తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట పట్టణ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి భారీ విరాళం

- కీ.శే, బొమ్మినేని గోపాల్ రెడ్డి గారి

**జ్ఞాపకార్థంగా 5,00,116 భారీ విరాళం**



**తొలి అక్షరం/నర్సంపేట ఫిబ్రవరి 27:** నర్సంపేట పట్టణంలోని స్థానిక శ్రీ భూనీలా సమేత వెంకటేశ్వర స్వామి పునరుద్ధరణ ఆలయ నిర్మాణానికి భారీ విరాళాన్ని కీర్తిశేషులు బొమ్మినేని గోపాల్ రెడ్డి జ్ఞాపకార్థంగా 5,00116 రూపాయలను అందించిన వారి సతీమణి బొమ్మినేని రమాదేవి, కుమారుడు బొమ్మినేని భాస్కర్ రెడ్డి. ఈ సందర్భంగా వారూ మాట్లాడుతూ..నర్సంపేట పట్టణంలో, ఎంతో అంకిత భావంతో సేవా దృక్పథం కలిగి వైద్య రగంలో విశిష్టత సేవలను అందించిన వ్యక్తిగా నర్సంపేట పట్టణ ప్రజలకు బొమ్మినేని గోపాల్ రెడ్డి సుపరిచితులని తెలియజేశారు. అయితే ఈ సందర్భంగా నర్సంపేట పట్టణంలో ఎంతో విశిష్టతమైన చరిత్ర కలిగిన నర్సంపేట శ్రీ వెంకటేశ్వర్ల స్వామి ఆలయ పునర్ నిర్మాణానికి భారీ విరాళాన్ని అందించినందుకు గాను ఆలయ కమిటీ సభ్యులు,భక్తులు, నర్సంపేట పట్టణ ప్రజలు,వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.అంతే కాకుండా ఆలయ ప్రధాన అర్చకులు బొమ్మినేని రమాదేవి బొమ్మినేని భాస్కర్ రెడ్డికి,వారి కుటుం సభ్యులకు శ్రీ వెంకటేశ్వర స్వామి కృపా కటాక్షం ఎల్లవేళలా ఉండాలని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ ప్రధాన అర్చకులు, నర్సంపేట పట్టణ ప్రజలు, భక్తులు,పాల్గొన్నారు.

# రంజాన్ మాసానికి మౌలిక సదుపాయాలు కల్పించాలి

- షాద్ నగర్ పట్టణ ముస్లిం ప్రముఖులు, నాయకులు
- మున్సిపల్ కమిషనర్ సునీతకు వినతి పత్రం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి27:** మార్చ్ ఒకటి నుండి ప్రారంభం కాబోయే ముస్లిం ప్రజల రంజాన్ పవిత్ర మాసం పురస్కరించుకొని షాద్ నగర్ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల రూపకల్పనకు సంబంధిత శాఖ కృషి చేసే విధంగా సహకరించాలని పట్టణ ముస్లిం ప్రముఖులు నాయకులు స్థానిక కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, సీనియర్ నాయకులు మహమ్మద్ ఇబ్రహీం,సయ్యద్ ఖదీర్, ముబారక్ అలీ ఖాన్, అలీం, కబీర్, జాఫర్ తదితరులు మున్సిపల్ కమిషనర్ ను గురువారం స్వయంగా కలుసుకొని రంజాన్ మాసం సందర్భంగా జన్మదిన శాఖ ఏర్పాట్ల గురించి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. నెలరోజులపాటు ఉపవాస దీక్షల సందర్భంగా మంచినీరు, వీధుల్లో విద్యుత్తు దీపాలు ఆయా ముస్లిం బస్తీలలో రోడ్ల పారిశుధ్యం తదితర అంశాలను కమిషనర్ తో చర్చించినట్లు తెలిపారు. ముఖ్యంగా ప్రార్థనా స్థలాల వద్ద పరిసరాలు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో కోరినట్లు తెలిపారు.

# విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి




**తొలి అక్షరం/నరసింహుల పేట ఫిబ్రవరి 27:** విద్యార్థులు తార్కిక ఆలోచన పెంపొందించుకోవడం ద్వారా పరిశోధన చేయుటకు ప్రేరణ కలుగుతుందని కేంద్రీయ విద్యాలయం మహబూబాబాద్ ఇన్చార్జి ప్రిన్సిపల్ ముఖేష్ కుమార్ విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవపు ముందస్తు వేడుకలలో భాగముగా గురువారం సైన్స్ ఫోటో ఎగ్జిబిషన్ ను ప్రారంభించినారు. ఈ సందర్భంగా సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పూలమాలను అర్పించినారు. తదనంతరము సర్ సి.వి. రామన్ 1928 ఫిబ్రవరి 28న రామన్ ప్రభావాన్ని కనుగొన్నందుకుగాను ప్రతి సంవత్సరము భారతదేశంలో ఫిబ్రవరి 28న సైన్స్ దినోత్సవం జరుపుకోవడం ఎంతో స్ఫూర్తిదాయకమని అన్నారు. విద్యార్థులు శాస్త్రీయ ఆలోచన చేయడం , తమ సమయాన్ని ప్రయోగశాలలో గడిపేటువంటి అవకాశాన్ని ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులు విద్యార్థులకు కల్పించినప్పుడే యువ శాస్త్రవేత్తలు తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైన్స్ ఉపాధ్యాయుడు ఇమాముద్దిన్ , భాస్కర్, రితేష్ తపస్వి , మీర్జా మోసిన్ బేగ్ తదితరులు పాల్గొన్నారు

# అంగరంగ వైభవంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం



**తొలి అక్షరం/నెక్కొండ ఫిబ్రవరి 27:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్నకోర్పోల్ గ్రామంలో కనీ విని ఎరుగని రితిలో అంగరంగ వైభవంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని శివసత్తులు, పార్వతమ్మల ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది . ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొని శివపార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించిన కొయ్యడ సరిత –అనిల్ కుమార్, తొలిఅక్షరం రిపోర్టర్ కొయ్యడ స్రవంతి– సుధాకర్, గంగాపురి రాజేశ్వరి – చంద్రమౌళి, బానోత్ శాంతమ్మ–సహదేవ్ లతోపాటు శివ కళ్యాణం లో పాల్గొన్న పార్వతమ్మలు తొగరు విజయ దూడాలు,తొగరు వరమ్మ, యాకయ్య, గంగపురి అనూష,పులి రాధిక, పులి స్వప్న, కడారి రజిత, అన్నబోయిన రామక్క, కాకతీయుల కళ వైభవాన్ని చాటి చెప్పే విధంగా 13వ, శతాబ్దం నాటి కాకతీయ కళాఖండం అయినటువంటి శివలింగ నంది విగ్రహాలు చిన్నకోర్పొల్ గ్రామంలోని స్వయంగా ఏక స్వపట్టిక శిలతో కూడినటువంటి శిల్పాలు కేవలం నెక్కొండ మండల పరిధిలోని చిన్నకొర్పొల్ లోమాత్రమే వెలసిల్లడం గమనార్హం . ఇలాంటి శిల్ప కళా ఖండాలు ఉన్న గ్రామాన్ని అధికార యంత్రం ఎండోమెంట్ అధికారులు గుర్తించి వేగులోకి తీసుకొచ్చి దేవాలయ నిర్మాణానికి సహకరించాల్సిందిగా గ్రామస్తులందరూ కోరుకుంటున్నారు. రాష్ట్రంలో నియోజకవర్గంలో ప్రభుత్వాలు పాలకులు పాలకవర్గం మారుతున్నప్పటికీ కూడా చిన్న కొర్పోల్ గ్రామ పరిస్థితి చాలా అధ్వానంగా ఉంది. రోడ్డు విషయంలో కానీ, సిగ్నల్ విషయంలో కానీ దేవాలయ నిర్మాణ విషయంలో గాని చాలా వెనుకబడి ఉంది, నెక్కొండ మండల చుట్టుపక్కల గ్రామాలలో ఉన్నటువంటి అభివృద్ధి చిన్నకోర్పోల్ గ్రామం విషయంలో అభివృద్ధికి నోచుకోలేనటువంటి పరిస్థితుల్లో ఉంది. అధికార యంత్రాంగం ప్రజాపాలన ప్రభుత్వం పట్టించుకోని గ్రామ పరిస్థితిని మార్చాల్సిందిగా గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.







# శివ భక్తులకు అన్నదానం చేసిన సద్దాం హుస్సేన్ దంపతులు

**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 27:** వేలేరు మండలంలోని రుద్ర రామేశ్వర దేవస్థానంలో గురువారం జిల్లా కబడ్డీ అసోసియేషన్ సహాయ కార్యదర్శి, వేలేరు మాజీ ఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్ దంపతులు శివస్వాములకు అన్నదానం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహా శివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని భగవంతుడిని మనస్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు హక్కును ఉపయోగించుకున్న మంత్రులు..





**తొలి అక్షరం/కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి 27:** కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ముగిసిందని ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. ఓటు హక్కును పలువురు మంత్రులు ఉపయోగించుకున్నారు, సాయంత్రం 04 గంటల వరకు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా పట్టభద్రుల ఓటింగ్ 53.05% శాతం, ఉపాధ్యాయ ఓటింగ్ 69.25% నమోదైనట్లు ఎమ్మెల్సీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. బ్యాలెట్ బాక్స్ లకు అధికారులు సీల్ చేశారు.


# చేనేత హస్తకళలను ప్రోత్సహించాలి: ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**తొలి అక్షరం/హనుమకొండ, ఫిబ్రవరి 27:** విభిన్న రూపాల్లో సంప్రదాయాలను దాటే చేనేత హస్తకళలను అందరూ ప్రోత్సహించాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కేంద్రంలో ఆర్ఇసి రోడ్డులో గల తార గార్డెన్స్ లో గురువారం ఏర్పాటు చేసిన “చేనేత హస్తకళ హ్యాండ్లూమ్ , హ్యాండిక్రాఫ్ట్ ప్రదర్శన, అమ్మకం స్టాల్స్ లను ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చేనేత హస్త కళలు పురాతనమైనవన్నారు. . ప్రదర్శన ఉంచిన ఉత్పత్తులు ఎంతగానో ఆకట్టుకుందనీ, ప్రతి ఒక్కరూ ప్రదర్శనను సందర్శించి, ఉత్పత్తులను కొనుగోలు చేయాలని కోరారు. అనంతరం నిర్వహకులు ఎమ్మెల్యే గారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు నాయిని లక్ష్మా రెడ్డి,డివిజన్ అధ్యక్షులు రాజమల్లారెడ్డి,సింగారపు రవి ప్రసాద్,నాయకులు రఘుపాల్ రెడ్డి,పవన్ కుమార్ మరియు చేనేత హస్తకళల నిర్వాహకులు, తదితరులు, ఉన్నారు.









## పోలింగ్ స్టేషన్లను సందర్శించిన ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్


**తొలి అక్షరం/కరీంనగర్ , ఫిబ్రవరి 27:** కరీంనగర్ లోని ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ స్టేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. డాక్టర్ స్ట్రీట్ లోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గల గ్రాడ్యుయేట్ పోలింగ్ స్టేషన్ ను, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఏర్పాటు చేసిన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పోలింగ్ స్టేషన్ ను సందర్శించారు. పోలింగ్ సరళిపై ప్రిసైడింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. ఓటర్ల గుర్తింపు కార్డు పరిశీలించి లోపలికి అనుమతించాలని అన్నారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పోలింగ్ నిర్వహించాలని ఆదేశించారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తన ఓటు హక్కును వినియోగించుకున్న పటాన్‌చెరు యువనాయకుడు మాదిరి పృథ్వీరాజ్



**తొలి అక్షరం/సంగారెడ్డి ఫిబ్రవరి 27:** మెదక్ – నిజామాబాద్ – ఆదిలాబాద్ – కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, పటాన్‌చెరు పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తన ఓటు హక్కును వినియోగించుకున్న యువ నాయకుడు మాదిరి పృథ్వీరాజ్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో విలువైనది అని, ప్రతి పట్టభద్రుడు తప్పకుండా తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. యువత సమాజ మార్పుకు కీలక భూమిక పోషించాలనే సంకల్పంతో, ఎన్నికల ప్రక్రియలో ప్రతి ఓటరు పాల్గొనాలని సూచించారు.

## సంగారెడ్డి జిల్లాలో పోలీస్ చట్టం: ఎస్ పి రూపేష్



**తొలి అక్షరం/సంగారెడ్డి , ఫిబ్రవరి 27:** సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా వచ్చే నెల ఒకటో తేదీ నుండి ముప్పై ఒకటో తేదీ వరకు పోలిస్ చట్టం అమలు చేయాలని నిర్ణయించినట్టు ఆ జిల్లా ఎస్ పి రూపేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఎక్కడైనా ముందస్తు అనుమతి లేకుండా ధర్నాలు,రాస్తారోకోలు, ఊరేగింపులు, సభలు, సమావేశాలు, ఆందోళన కార్యక్రమాలు చేపట్టకూడదని అన్నారు. ఎవరైన అతిక్రమించిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకొంటామని హెచ్చరించారు.

## చిట్యాల పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన డీఎస్పీ సంపత్ రావు

**తొలి అక్షరం/చిట్యాల, ఫిబ్రవరి 27:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్న సందర్భంగా . ఈ మేరకు భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించారు. ఏలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. పోలింగ్ కేంద్రంలో ఏలాంటి అసౌకర్యాలు తలెత్తకుండా చూడాలని అధికారులకు సూచించారు. వారి వెంట.సిఐ మల్లేష్.ఎస్ఐ శ్రావణ్ కుమార్.పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.




# వడదెబ్బ లక్షణాలు వడదెబ్బ నివారణ చర్యల గురించి సమీక్ష సమావేశం

**● గర్భవతులను తొందరగా గుర్తించి రిజిస్ట్రేషన్ చేయాలి ● పిల్లలందరికీ క్రమం తప్పకుండా వ్యాక్సిన్ వేయాలి ● షాద్నగర్ డివిజన్ సమీక్ష సమావేశం నిర్వహించిన డాక్టర్ వి విజయలక్ష్మి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్‌ఓ**



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి27:** గురువారం మధ్యాహ్నాము షాద్ నగర్ డిప్యూటీ డిఎం హెచ్ ఓ ఆఫీసులో డాక్టర్ బి విజయలక్ష్మి ఆధ్వర్యంలో షాద్నగర్ డివిజన్ లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల లోని వైద్య అధికారులకు, హెల్త్ సూపర్వైజర్లకు, డీఈఓ లకు మరియు ఏఎన్ఎం లకు సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమీక్షా సమావేశంలో డాక్టర్ వి విజయలక్ష్మి ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం యొక్క అచీవ్మెంట్ గురించి తెలియచేసి, గర్భవతులను తొందరగా గుర్తించి త్వరగా రిజిస్ట్రేషన్ చేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. ప్రతి గర్భవతిని ఆన్లైన్లో ఎంటర్ చేయాలని, ప్రతి గర్భవతికి ఈడిడి డేటు ( కాన్పు తేదీ ) తెలియజేయాలని చెప్పారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఆసుపత్రి కాన్పులను పెంచాలని వైద్యాధికారులకు డాక్టర్ విజయలక్ష్మి తెలియజేశారు. పుట్టినప్పటినుంచి 2సంవత్సరములోని పిల్లలందరికీ వ్యాక్సిన్లను తప్పకుండా వేయాలని ఏఎన్ఎం లకు తెలియజేశారు. గ్రామాలలోని 30 సంవత్సరములు దాటిన ప్రతి ఒక్కరికి బి.పి మరియు సుగర్ పరీక్షలను చేయాలని వైద్యాధికారులకు తెలియజేశారు. బి.పి మరియు షుగర్ పేషెంట్లకు ప్రతినెల మందులను అందజేయాలని ఏఎన్ఎం లకు చెప్పారు. ఈసంజీవిని మరియు ఆన్లైన్ డాటాను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని డీఈఓ లకు తెలియజేశారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల హెల్త్ సూపర్వైజర్లు మంత్లీ రిపోర్టులను వెంటనే జిల్లాకు పంపవాలని తెలియజేశారు. హెల్త్ ఎడ్యుకేటెర్ జె శ్రీనివాసులు ఏఎన్ఎం లకు వడదెబ్బ గురించి ఈ క్రింది విధంగా తెలియచేశారు.**వడదెబ్బ నివారణ లక్షణాలు ..** 1).శరీర ఉష్ణోగ్రత పెరిగినప్పటికీ చమటలు పట్టకపో వడం 2).అధిక దాహం వేయడం 3). వడదెబ్బకు ఫిట్స్ రావడం లేదా పాక్షిక అపస్మారక స్థితిలోకి వెళ్లడం 4).మగతగా అనిపించడం లేదా తల తిరగడం.**నివారణ చర్యలు...** 1).రోజు 10 గ్లాసుల కన్నా ఎక్కువ నీరు తాగాలి. 2).బయటకు వెళ్లేటప్పుడు గొడుగు లేదా క్యాపు వదలైన లేత రంగు కాటన్ దుస్తులు ధరించాలి. 3).వీలైనంతవరకు ప్రత్యక్ష సూర్యరశ్మికి గురికాకుండా కాపాడుకోవాలి. 4).చల్లని నీటితో స్నానం చేయాలి.**ప్రథమ చికిత్స ..** 1).వడదెబ్బకి గురైన వ్యక్తిని ప్రత్యక్ష సూర్యరశ్మి నుండి నీడ ఉన్న చల్లని ప్రాంతానికి తరించాలి.తలను నీటితో తడిపిన గుడ్డతో కప్పాలి. 3).మగతగా లేకపోతే నీరు, లేదా ఓ ఆర్ ఎస్ ద్రావణాన్ని త్రాగించాలి. అని హెల్త్ ఎడ్యుకేటర్ జే శ్రీనివాసులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు డాక్టర్ అమృత జోసెఫ్, డాక్టర్ హరికిషన్, డాక్టర్ స్రవంతి, డాక్టర్ రాఘవేందర్, డాక్టర్ నికిత, డాక్టర్ కార్తీక్, హెల్త్ ఎడ్యుకేటర్ జె శ్రీనివాసులు, హెల్త్ సూపర్వైజర్లు, డీఈవోలు మరియు ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

# షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్లేట్ల లొల్లి


**● ప్లేటు గ్లాసు తిరిగి ఇవ్వకుంటే డబ్బులు చెల్లించండని హుకుం జారీ చేసిన ప్రిన్సిపల్**

**● NOC ఇవ్వాలంటే ప్రతి విద్యార్థి 50 రూపాయలు చెల్లించాలి**

**● విద్యార్థుల దగ్గర డబ్బులు వసూలు చేస్తున్న జూనియర్ కళాశాల సిబ్బంది**

**● లక్షలు పెట్టి విద్యార్థులకు అన్నదానం చేస్తుంటే 50 రూ. ప్లేట్ల పంచాయతీ ఏంటో**







**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి27:** పరీక్షలు దగ్గర పడుతున్నాయి వచ్చే నెల మార్చి 5,6 తేదీలలో ఇంటర్మీడియట్ పరీక్షలు మొదలుకానున్నాయి. ఈ ఏడాది కొత్త నిబంధనలతో ఇంటర్ వార్షిక పరీక్షల హాల్‌టికెట్లను ఆయా కళాశాలల లాగిన్లలో ఉంచామని ఇంటర్‌బోర్డు తెలిపింది. విద్యార్థులు కళాశాలల నుంచి హాల్‌టికెట్లను తీసుకోవాలని బోర్డు కార్యదర్శి కృష్ణఆదిత్య ఇప్పటికే సూచించారు.ఇంతవరకు బాగానే ఉంది షాద్ నగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సిబ్బంది హాల్ టికెట్ల విషయంలో కొత్త నిబంధనలకు తెరతీశారు గత డిసెంబర్ నెలలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఔదార్యంతో దూరప్రాంతాల నుంచి చదువుకోడానికి వచ్చే పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు అదేవిధంగా పిల్లలు తినడానికి ప్లేట్లను గ్లాసులను కూడా ఆయననే అందివ్వడం జరిగింది అయితే జూనియర్ కళాశాలలో దాదాపు 800 మంది విద్యార్థు ఉండగా 600 ప్లేట్లు మాత్రమే పిల్లలకు పంచడం జరిగింది. అసలు విషయానికి వస్తే ఇంటర్ పరీక్షల హాల్ టికెట్లు డౌన్లోడ్ చేసుకోవాలంటే కాలేజీ వెబ్ సైట్ లోనే చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి విద్యార్థుల నుండి ఎన్ఓసి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. అది దేనికో ఒకసారి చూద్దాం ఎన్ఓసి సర్టిఫికెట్ జారీ చేయాలంటే మీరు తీసుకున్న ప్లేటు గ్లాసు కళాశాలకు తిరిగి ఇవ్వాలని ప్రిన్సిపల్ నిబంధన విధించాడు. 800 మంది విద్యార్థులకు గాను పంచింది 600 ప్లేట్లు అయితే మిగిలిన రెండు వందల మంది విద్యార్థులు అసలు ప్లేటు గ్లాసులు తీసుకోలేదని చెప్తున్నారు. ప్లేట్లు గ్లాసులు తిరిగి ఇవ్వలేని విద్యార్థులు ప్రతి ఒక్కరు 50 రూపాయలు చెల్లించాలని హుకుం జారీ చేశారు. దీంతో విద్యార్థులు చేసేదిలేక 50 రూపాయలు చెల్లించి ఎన్ఓసి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. ఎమ్మెల్యే శంకర్ మధ్యాహ్న భోజనం ప్రారంభించిన రోజు ప్లేట్లు పంచిన సమయంలో ఏ ఏ విద్యార్థికి ఇచ్చామన్న కనీస సమాచారం కాలేజీ సిబ్బంది దగ్గర లేకపోవడం గమనార్హం ఇచ్చే ముందు విద్యార్థి పేరు రాసుకొని ఇవ్వాలన్న కనీస ఆలోచన లేకపోవడంతో ఇప్పుడేమో ప్లేటు గ్లాసు ఇస్తేనే ఎన్వోసీ ఇస్తామనడంతో పిల్లలు అయోమయంలో పడ్డారు. కొందరు పిల్లలు ఇక్కడ మేము భోజనం చేయలేదు ప్లేటు గ్లాసు తీసుకోలేదు మొర్రో అని నెత్తి నోరు మొత్తుకుంటున్న కాలేజీ సిబ్బంది వినడం లేదని అంటున్నారు. ఈ విషయమై కాలేజ్ ప్రిన్సిపల్ సర్వేశ్వర్ రెడ్డిని వివరణ త్వరగా అలాంటిదేంలేదు కాలేజీకి వచ్చిన ప్రతి విద్యార్థి తీసుకున్నారు అడిగితే ఇప్పుడేమో లేవని చెప్తున్నారు. అందుకే ఇస్తే ప్లేట్లు ఇవ్వండి లేదంటే 50 రూపాయలు చెల్లించండి అని వారిని భయపెట్టడానికి మాత్రమే చెప్పడం జరిగిందని ఎవరి దగ్గర డబ్బులు తీసుకోలేదని చెప్తూనే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు పంచిన రోజు వారి వివరాలు తీసుకోకపోవడం వాస్తవమే కానీ కొత్త విద్యా సంవత్సరంలో వచ్చే పిల్లలకు ఇబ్బంది కలగకుండా ఇలా చేయవలసి వచ్చింది అని వివరణ ఇచ్చాడు. ప్లేటు గ్లాసు ఇవ్వని ప్రతి విద్యార్థి దగ్గర 50 రూపాయలు ఎలా వసూలు చేస్తారు అన్న ప్రశ్నకు మాత్రం సమాధానం దాటవేస్తున్నారు. కానీ కాలేజ్ సిబ్బంది మాత్రం ప్రతి విద్యార్థి దగ్గర డబ్బులు తీసుకుంటూ దొరికిపోవడం వాస్తవం ఎందుకు తీసుకుంటున్నారని వారిని అడిగితే ప్రిన్సిపల్ డబ్బులు తీసుకోమన్నాడు అందుకే తీసుకుంటున్నాం అని సమాధానం ఇస్తున్నారు. పిల్లలు ఇస్తున్న మాట వాస్తవం సిబ్బంది తీసుకుంటున్న మాట వాస్తవం ఇలా నిరుపేద విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తూ కాలేజీ సిబ్బంది డబ్బులు వసూలు చేయడం ఎంతవరకు సమంజసమో వారికే తెలియాలి పేద పిల్లలకు విద్యను అందించాల్సిన ప్రభుత్వ జూనియర్ కళాశాలలె ఇలా వ్యవహరిస్తే మా పరిస్థితి ఏంటని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక గుడుంబాను ఉపేక్షించేది లేదు

**● మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్**

**తొలి అక్షరం/మరిపెడ ఫిబ్రవరి 27:** ప్రభుత్వ అనుమతులు లేకుండా దొంగతనంగా ఇసుక రవాణా చేస్తున్న వారిపై కేసులు నమోదు చేస్తూ కఠిన చర్యలు తీసుకుంటున్నాం అని మరిపెడ ఎస్సై బోలగాని సతీష్ గౌడ్ తెలిపారు అయినా కూడా కొంతమంది ఇదే వ్యాపారంగా మలుచుకున్న వ్యక్తులు పోలీసుల నుండి తప్పించుకుంటూ ఇసుక రవాణా చేస్తున్నారు అలా ఈరోజు అక్రమంగా ఇసుక రవాణా చేయడానికి వచ్చిన ఒక ఇసుక ట్రాక్టర్ను పోలీసులు చాకచక్యంగా పట్టుకుని స్టేషన్ కి తరలించి వారిపై కేసు నమోదు చేసాం అన్నారు ట్రాక్టర్ డ్రైవర్ ఆంగోతు రవీందర్ తండ్రి సూర్య 40 సంవత్సరాలు గ్రామం చింతల గడ్డ తండా మరిపెడ మండలం జిల్లాకు చెందిన వ్యక్తిగా గుర్తించామన్నారు **అక్రమ నల్ల బెల్లంతో గుడుంబా తయారు చేస్తున్న వారిపై కేసు నమోదు..** నీలి కుర్తి గ్రామ శివారు దాస్య తండాకు చెందిన ఇద్దరు వ్యక్తులు అక్రమంగా నల్ల బెల్లం తో గుడుంబా తయారు చేస్తూ పోలీసులకు దొరికిపోయారు అట్టివారిపై కేసు నమోదు చేసాం అన్నారు నిందితులు బానోతులాలు తండ్రి చంద్రు 60 సంవత్సరాలు గ్రామం దాస్య తండా నీలికుర్తి గూగులోత్ వీరన్న తండ్రి చంద్యా 35 సంవత్సరాలు గ్రామం దాస్య తండా నీలికుర్తి అజ్మీర నరేష్ తండ్రి దేవిన్య 27 సంవత్సరాలు గ్రామం చందా తండా చిల్లంచర్ల నిందితుల వద్ద స్వాధీనం చేసుకున్న సొత్తు వివరాలు 1.5 కింటాల నల్ల బెల్లం దీని విలువ సుమారు 15 వేల రూపాయలు ఉంటుంది అన్నారు అలాగే 30 కేజీల పట్టిక విలువ సుమారు 3000 ఉంటుంది అన్నారు 200 లీటర్ల పానకం విలువ సుమారు 20000 ఉంటుంది అన్నారు ఇలా ఎవరైనా సరే అక్రమంగా ప్రజల ఆరోగ్యాలకు హాని కలిగించే గుడుంబా తయారు చేస్తూ పట్టుబడితే అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు



# శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేటి ఆధునిక ప్రపంచం

- పరిధి దాటని సైన్స్ పరిజ్ఞానమే మేలు
- స్వదేశీ పరిజ్ఞానంతో దూసుకెళ్తున్న భారత్
- నూతన ఆవిష్కరణల దిశగా ముందడుగు
- సివి రామన్ ఎఫెక్ట్ భావితరాలకు మార్గదర్శి
- పరిధి దాటని సైన్స్ మానవ పురోగతిలో కీలకం
- నేడు జాతీయ సైన్స్ దినోత్సవం



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి (పి. సైదులు), ఫిబ్రవరి 27:** అత్యాధునిక కంప్యూటర్ మైక్రోసాఫ్ట్ లాంటి అధునాతనమైన పరిజ్ఞానం ప్రపంచంలో సైన్స్ విజ్ఞానాన్ని వేగంగా కొత్త కొత్త ఆవిష్కరణలతో మానవ అవసరాలకు సహకారం అందిస్తున్న నేపథ్యంలో మన చుట్టూ పరిసరాల్లో ఉన్నటువంటి అనేక కొత్త విషయాలు కనుగొనే మార్గంలో మానవ మేధస్సు అనేక నూతన ఆవిష్కరణలతో మానవుడు అవసరాలను సులభతరం చేసే అనేక మార్గాలను అన్వేషిస్తూనే ఉంటాడు. ఈ క్రమంలో అనేక కొత్త విషయాలను కనుక్కుంటాడు. భారతీయ శాస్త్రవేత్త సివి రామన్ సముద్రపు నీరు నీలంగా కనిపించడానికి గల కారణాలను భౌతిక ఆధారాలతో నిరూపించాడు నిజానికి సముద్రపు నీరు నీలిరంగుగా ఉండదు సూర్యకాంతి సముద్రం మీద పడినప్పుడు కాంతి లోని నీలిరంగు పరిక్షేపనం చెంది. మన కంటిలోకి చేరడం వలన నిలిరంగుగా సముద్రం కనబడుతుందని అప్పటివరకు ప్రపంచానికి తెలియని విషయాన్ని తన మీద సంపత్తితో ఆవిష్కృతం చేసిన వ్యక్తి భారతీయ శాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్ 1930 సంవత్సరంలో ఈ సందర్భంగా అతనికి నోబెల్ పురస్కారం లభించింది. అంతేకాకుండా పరమాణు నిర్మాణాల వైవిధ్యాన్ని కృత్రిమంగా రసాయన సమ్మేళనాలను అందులోని అణువుల తీరు వైద్యంలో వాడేటువంటి మందుల విశ్లేషణ చేయడం ఇలాంటి పరిశోధనలు రామన్ కు ప్రపంచంలోనే గొప్ప పేరు తెచ్చింది. అంతేకాకుండా భారతదేశంలో మేధా సంపత్తికి కొదవలేదనే వాస్తవాన్ని ఆనాడే రామన్ నిరూపించి చూపించాడు. ఈ సందర్భంగా రామన్ ఎఫెక్ట్ నిరూపించిన రోజు ఫిబ్రవరి 28వ తేదీని జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటాం. అప్పటి ఇప్పటి నేటి తరం వారికి కూడా ఒక ఆదర్శప్రాయుడిగా కొత్తతరం శాస్త్ర సాంకేతిక అభివృద్ధిని అందిపుచ్చుకునే విధంగా రామన్ లాంటి భారతీయ శాస్త్రవేత్తలు దేశానికి పేరు తీవడమే కాకుండా ప్రపంచ స్థాయిలో మానవ మూడవ విశ్వాస పరిజ్ఞానాన్ని పక్కన పెట్టడానికి నిజమైన ఆలోచన ధోరణి కలిగించడానికి భారతీయ శాస్త్రవేత్తల ఆవిష్కరణలు ఎంతగానో మానవ సమాజానికి సహకరిస్తాయి.

**మానవ మేధస్సు నిరంతరం అన్వేషిస్తూనే ఉంటుంది:** పురాతన మానవునుండి నేటి ఆధునిక ప్రపంచంలో మానవ సామాజిక అభివృద్ధి పథంలో నిరంతరం తన అవసరాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా ఆవిష్కరణ దిశగా మానవ మీదస్సు పలు అంశాలపై శోధిస్తూనే ఉంటుంది. కొత్త విషయాలను సాధిస్తూనే ఉంటుంది ఏ ఆవిష్కరణ అయినా ప్రపంచంలోని మానవాళికి మానవ మనుగడకు ఉపయోగపడే



విధంగా ఉంటుంది. నూతన ఆవిష్కరణలను ప్రజలకు అందించే వ్యక్తుల కృషి చిరాస్థాయిగా మానవ చరిత్ర ఉన్నంతవరకు ముందు తరాలకు ఆదర్శప్రాయంగా ఉంటూనే ఉంటుంది.

**నేటి ఆధునిక ప్రపంచాన్ని శాసిస్తున్న టెక్నాలజీ:** ప్రపంచంలో అభివృద్ధి చెందినటువంటి అభివృద్ధి చెందుతున్నటువంటి ఆధునిక పరిజ్ఞానంలో భారతదేశంలో ముందు వరసలోకి పురోగమిస్తూనే ఉంది భారతదేశం అదునాతనమైన శాస్త్రం అప్పటినుండి ఇప్పటివరకు పరిణితి చెందుతూనే ఉంది ఆర్యభట్ట వరహమీరుడు లాంటి అనేక భారతీయ శాస్త్రవేత్తలు తత్వవేత్తలు వివిధ రంగాల్లో విశ్వ రహస్యాలను ఆనాడే శోధించారు భావితరాల శాస్త్రవేత్తలకు మార్గదర్శకాలను సూచించారు అనడంలో అతిశయోక్తి లేదు. భారతదేశ పరిశోధన సంస్థ ఇస్రో అనేక విజయాలను తన సొంతం చేసుకుంటూ పోతుంది. స్వదేశంగా శాస్త్ర పరిజ్ఞానాన్ని తయారు చేసుకోవడంలో సఫలీకృతం అవుతుంది అనేక కృత్రిమ రాకెట్లను విజయవంతంగా అంతరిక్షంలోకి పంపిస్తూనే ఉంది. విశ్వ ఆవిర్భావం గురించి విశ్వ రహస్యాల గురించి పరిశోధన చేస్తూనే ఉంది చంద్రమండలం దక్షిణ ధ్రువం మీద దిగిన మొట్టమొదటి కృత్రిమ ఉపగ్రహం చంద్రయాన్ 3 చంద్రుడి పై అనేక విషయాలను తెలుసుకునేందుకు ప్రయత్నం చేసింది భారతదేశం స్వయంగా అంతరిక్షంలో అంతరిక్ష కేంద్రాన్ని తయారు చేసుకునేందుకు ఏర్పాటను ప్రారంభించింది మానవ శాస్త్రవేత్తలను స్వయంగా చంద్రమండలం మీదికి పంపేందుకు ప్రయత్నాలు ప్రారంభించింది. స్వదేశీ పరిజ్ఞానంతో దేశానికి మానవాళికి ఉపయోగపడే కొత్త కొత్త ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి విజయాలను సాధిస్తూనే ఉంది. భారతదేశం ఆధునిక టెక్నాలజీ వైద్య విద్య రంగాల్లో కూడా నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టింది. ఆధునిక టెక్నాలజీ భావితరాలకు అందిస్తూనే ఉంది.

**ఆధునిక టెక్నాలజీని సరైన రీతిలో వాడుకోవాల్సిందే:** ప్రస్తుత అత్యాధునిక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రపంచంలో మానవ స్థితిగతుల్ని మార్చేసే క్రమంలో ఇంకో అడుగు ముందుకు వేసింది. ఇలాంటి సందర్భాల్లో సరైన రీతిలో పరిజ్ఞానాన్ని పరిమితంగా ఉపయోగించుకోకుంటే మానవుని పరిజ్ఞానం మితిమీరి పోయి రానున్న తరాల్లో మానవ మీదస్సు స్వశక్తిని నిరూపించుకుంటుందో వేచి చూడాల్సిందే పోతుందా అనే సందేహాలు కలగక మనం శాస్త్రం అనేది మానవాళి శాంతికి దోహదపడాలి ఆరోగ్యకరమైన పరిజ్ఞానం ఉండాలి తప్ప మానవాళి విధ్వంసానికి ఎలాంటి శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం **ఆమోదయ యోగం కాదని సత్యాన్ని ప్రతి ఒక్కరు ప్రపంచంలో గుర్తించాల్సిందే:** ఏదేమైనప్పటికీ ఆవిష్కరణ అనేది మనవాళ్ళకి ఉపయుక్తమైన ఉండాలి ఒకవేళ అది నిష్ప్రయోజనం అయితే దానిని పూర్తిస్థాయిలో నిరోధించే విధంగా మానవ పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందాలి ప్రయోగాలు మానవాళికి మనుగడకు దోహద కారి కావాలి తప్ప వినాశనాన్ని కోరుకునే విధంగా ఉండకూడదనే విశ్వాసాన్ని అభిప్రాయాన్ని అప్పుడు ఇప్పుడు అందరు శాస్త్రవేత్తలు భావిస్తుండటం గమనార్హం. శాస్త్రవేత్తలు సమాజంలో సమస్యలు ఎదురైతున్నప్పుడు వాటిని ఎదుర్కొనే విధంగా సరికొత్త పరిష్కారాలు కనుగొనుటకు ప్రయత్నిస్తుంటారు. ఇందులో కొందరు సఫలీకృతమవుతారు మరికొందరు తమ జీవితాంతం సమస్య పరిష్కారాన్ని కృషి చేస్తూనే ఉంటారు ఇలాంటి శాస్త్రవేత్తలకు ప్రపంచంలోని మానవళి రుణపడి ఉంటుందని చెప్పకనే చెప్పవచ్చు భారతదేశం కూడా ప్రపంచంలో అత్యున్నత స్థానంలో శాస్త్రవేత్తలు అనేక విషయాలను కనుగొనుటలో ముందుంటున్నారు ఈ నాగరిక ప్రపంచంలో అనేకమంది శాస్త్రవేత్తల కృషి ఫలితమే నేటి మానవుడు నివసిస్తున్న సౌకర్యాలతో కూడిన అత్యాధునిక పరిజ్ఞానంతో నిండిన ప్రపంచమని చెప్పవచ్చు ఇదే తరహాలో రాబోయే కాలంలో భారతదేశం అనేక నూతన ఆవిష్కరణలకు ప్రపంచ వేదిక కాబోతుందనడంలో సందేహం లేదు.



– (దాడిశెట్టి శ్యామ్ కుమార్)

# వక్ఫ్ బిల్లుకు కేబినెట్ ఆమోదం..



**ఢిల్లీ :** జాయింట్ పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) రిపోర్ట్ ఆధారంగా వక్ఫ్ సవరణ బిల్లుకు ఫిబ్రవరి 19న జరిగిన సమావేశంలో కేంద్ర కేబినెట్ ఆమోదించినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా జేపీసీ ప్రతిపాదించిన 23 మార్పులలో 14 మార్పులను మంత్రివర్గం ఆమోదించిందని సమాచారం. ఈ నేపథ్యంలో మార్చి 10న కీలక పరిణామం చోటు చేసుకోనుందని తెలుస్తోంది. అవును... ఈ ఏడాది జరిగిన బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో పార్లమెంటులో ప్రతిపక్షాల తీవ్ర అభ్యంతరాల మధ్య ఈ నివేదికను ఉభయసభల్లోనూ ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఈ సమయంలో రెండు సభల్లోనూ కార్యకలాపాలు కొద్దిసేపు వాయిదా పడ్డాయి. ఈ నేపథ్యంలో.. జేపీసీ రిపోర్టుల నుంచి కొన్ని అంశాలు తొలగించారంటూ ప్రతిపక్ష ఎంపీలు ఆరోపించారు. ఈ సందర్భంగా బీజేపీ నేత జగదాంబికా పాల్ నేతృత్వంలోని జేపీసీ.. పక్షపాతంతో వ్యవహరించిందని.. సరైన సంప్రదింపులు లేకుండానే బిల్లును తొందరగా అమలు చేశారని మండిపడింది. ఫిబ్రవరి 5న జరిగిన ఢిల్లీ ఎన్నికల్లో బీజేపీ గెలిచిన నేపథ్యంలో.. పాల్ వక్ఫ్ బిల్లును సభలో ఆవేశపూరితంగా తీసుకురావడానికి ప్రయత్నించారని ఆరోపించింది. అయితే.. ఆ ఆరోపణలను కేంద్రం తోసిపుచ్చింది. ఇందులో భాగంగా... ప్రతిపక్ష వాదనలు సత్య దూరాలని.. జగదాంబికా పాల్ ప్రతీ ఒక్కరి అభిప్రాయాలు వినడానికి ప్రయత్నించారని, సవరణలను ప్రతిపాదించడానికి అందరికీ తగినంత సమయం ఇచ్చారని ప్యానెల్ సభ్యురాలు, లోక్ సభ ఎంపీ అపరాజిత సారంగి తెలిపారు. ఈ సమయంలో గత వారమే కేంద్ర మంత్రివర్గం జాయింట్ పార్లమెంటరీ కమిటీ రిపోర్టును ఆమోదించిందని.. ఈ నేపథ్యంలో మార్చి 10న ప్రారంభం కానున్న బడ్జెట్ సమావేశాల రెండో భాగంలో ఈ వక్ఫ్ ఆస్తుల రిజిస్ట్రేషన్ ను క్రమబద్ధీకరణ బిల్లుకు లైన్ క్లియర్ అయ్యే అవకాశాలున్నాయని అంటున్నారు. మరోపక్క జేపీసీలో బీజేపీ, దాని అనుబంధ పార్టీల నుంచి 16 మంది ఎంపీలు ఉండగా.. ప్రతిపక్ష పార్టీల నుంచి కేవలం 10 మంది ఎంపీలు మాత్రమే ఉన్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అందువల్లే ప్రతిపక్షాల నుంచి వచ్చిన 44 మార్పులు తిరస్కరిం చబడ్డాయని.. బీజేపీ చేసిన 23 మార్పుల్లో 14 మార్పులను మంత్రి వర్గం ఆమోదించిందని అంటున్నారు. ఈ బిల్లు చట్టంగా మారితే వక్ఫ్ బోర్డులో ముస్లిమేతరులు సభ్యులుగా ఉంటారని అంటున్నారు. దీనిపై స్పందించిన కేంద్రం... వక్ఫ్ ఆస్తుల నిర్వహ ణలో పారదర్శకత, జవాబుదారీతనాన్ని తీసుకురా వడమే ఈ బిల్లు ముఖ్య ఉద్దేశమని చెబుతోంది. అయితే... ఇది మత స్వేచ్ఛపై ప్రత్యక్ష దాడి అని కాంగ్రెస్ నేత కేసీ వేణుగోపాల్ విమర్శించారు! ఈ సందర్భంగా... వక్ఫ్ బోర్డులో ముస్లిమే తరులను నియమించడంపై ప్రధానంగా విపక్షాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. హిందూ దేవాదాయ–ధర్మాదాయ పరిషత్తులు, క్రైస్తవుల బోర్డులు, సిక్కుల బోర్డుల్లో ఆయా మతాలవారు తప్పిస్తే వేరే మతాలవారు లేనప్పుడు.. ముస్లింల విషయంలోనే అలా చేయాలనుకోవడం ఏమిటని కాంగ్రెస్ సభ్య లు ప్రశ్నిస్తున్నారు. దీనిపై ఇప్పటికే స్పందించిన ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా.. స్వరణ లు వక్ఫ్ ప్రయోజనాల కోసం చేసినవి కావని, ఇవి వక్ఫ్ బోర్డుల్ని నాశనం మేసి, కేంద్ర ప్రభుత్వ జోక్యాన్ని పెంచుతాయని ఆరోపించారు. దీనివల్ల ముస్లింలు తమ మసీదులనూ కోల్పోవాల్సి వస్తుందని అన్నారు. కాగా... జనవరి 29న ముసాయిదా నివేదికను జేపీసీ ఆమోదించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా... 15–11 మెజారిటీ ఓటుతో నివేదికను ఆమోదించింది. ఈ సందర్భంగా బీజేపీ సభ్యులు చేసిన 14 సవరణలను కమిటీ ఆమోదించగా.. ప్రతిపక్ష సభ్యులు సూచించిన మార్పులను కమిటీ తిరస్కరించింది! కమిటీ ఆమోదించిన సవరణల ప్రకారం రాష్ట్ర వక్ఫ్ బోర్డులో ముస్లిం ఓబీసీ వర్గానికి చెందిన ఒక సభ్యుడు ఉంటాడు. ఇదే సమయంలో.. రాష్ట్ర ప్రభుత్వాలు అఘాఖానీ, బోహ్రా వర్గాలకు ప్రత్యేక వక్ఫ్ బోర్డులను ఏర్పాటు సవరణల్లో ఉన్నాయి.

# దళపతి విజయ్ ఇంటి పై చెప్పు.. భగ్గుమన్న తమిళనాడు

**పూంజేరి:** తమిళ సినీ పరిశ్రమలో ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధ్యక్షుడు దళపతి విజయ్ ఇంటిపై ఒక యువకుడు చెప్పు విసరిన ఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. ఈ సంఘటన అభిమానులను ఆగ్రహానికి గురిచేసింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలను పోలీసులు ఆరాతీస్తున్నారు. –టీవీకే ప్రత్యేక సమావేశంటీవీకే పార్టీ ఆవిర్భవించి ఏడాది పూర్తయిన సందర్భంగా బుధవారం మహాబలిపురం సమీపంలోని పూంజేరి గ్రామంలోని రిసార్ట్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్టీ జిల్లా కార్యదర్శులు, 2,500 మంది ముఖ్య నిర్వాహకులు హాజరయ్యారు. ఈ సమావేశంలో తమిళ హక్కులు, భాషా అభిమానం, రాజకీయ మార్పులు, మత సామరస్యం వంటి అంశాలపై నేతలు ప్రతిజ్ఞ చేశారు. ఇటీవల వీసీకే పార్టీని వీడి టీవీకేలో చేరిన ఆదవ అర్జునన్ మాట్లాడుతూ డీఎంకే కూటమికి భవిష్యత్‌లో దెబ్బ తగలనుందని, విజయ్‌ను ఇకపై దళపతి కాక తలైవా అని పిలుద్దామని సూచించారు. విజయ్ కూడా 2026లో తమ పార్టీ గెలుపు తథ్యమని, రాష్ట్ర ప్రజల మద్దతుతో మరో చరిత్రను సృష్టించనున్నట్లు ధీమా వ్యక్తం చేశారు.– విజయ్ ఇంటిపై చెప్పు విసరిన ఘటనఈ సభ జరుగుతున్న సమయంలో, నీలాం గరైలో ఉన్న విజయ్ ఇంటిపై గుర్తు తెలి యని వ్యక్తి అకస్మాత్తుగా చెప్పు విసిరాడు. ఈ ఘటనను గమనించిన సెక్యూరిటీ సిబ్బంది అతన్ని పట్టుకునే ప్రయత్నం చేశారు. కానీ, ఆ యువకుడు అక్కడి నుంచి పరారీ అయ్యాడు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కొందరు అతను మానసిక సమస్యలు ఉన్న వ్యక్తి కావొచ్చని అనుకుంటున్నప్పటికీ, విజయ్ అభిమానులు మాత్రం దీని వెనుక రాజకీయ కుట్ర ఉండొచ్చని అనుమానిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా కూడా ఈ ఘటనపై భిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. –భగ్గుమన్న అభిమానులువిజయ్ అభిమానులు ఈ ఘటనపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. తమ అభిమాన హీరోపై కావాలనే కుట్ర పన్ని, అతని ఇంటిపై దాడి జరిగిందని భావిస్తున్నారు. పోలీసుల ద్వారా సత్వర న్యాయం జరిగేలా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. విజయ్ రాజకీయంగా బలపడుతుండటంతో, కొందరు ఉద్దేశపూర్వకంగా ఈ చర్యకు పాల్పడి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ ఘటన మరింత ముదిరే అవకాశం ఉండటంతో పోలీసులు కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతున్నారు. త్వరలోనే ఈ ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉంది.

# సింగరేణి బొగ్గు ధర తగ్గించండి పరిశ్రమల యాజమాన్యాలు వినతి



**హైదరాబాద్ :** హైదరాబాద్ బొగ్గు ఆధారిత సిమెంటు, స్పాంజ్, ఐరన్, సిరామిక్స్, ఫార్మా వంటి పరిశ్రమలు నేటి క్లిష్ట మార్కెట్ పరిస్థితుల్లో మనుగడ సాగించాలంటే సింగరేణి సంస్థ తన బొగ్గు ధరను తగ్గించాల్సిన అవసరం ఉందని విద్యుత్తేతర పరిశ్రమల యాజమాన్యాలు సింగరేణి సంస్థకు మొర పెట్టుకున్నాయి. ముఖ్యంగా తమ పరిశ్రమల మనుగడ, తమపై ఆధారపడిన వేల మంది స్థానిక చిరు ఉద్యోగుల భవిష్యత్ దృష్ట్యా తక్కువ ధరకు బొగ్గును విదేశాల నుంచి లేదా ఇతర బొగ్గు సంస్థల నుంచి దిగుమతి చేసుకోవాల్సి వస్తోందన్నారు. తొలిసారిగా అన్ని ఏరియాల జీఎంలు, క్వాలిటీ జీఎంలు, క్వాలిటీ ఇన్చార్జీలతో కలిసి సింగరేణి భవన్ లో గురువారం సంస్థ నిర్వహించిన విద్యుత్తేతర వినియోగదారుల సమావేశంలో దాదాపు 60కి పైగా సంస్థల నుంచి ప్రతినిధులు పాల్గొన్నారు. గత ఏడాది సింగరేణి ఉత్పత్తి చేసిన 70 మిలియన్ టన్నుల బొగ్గులో 9 మిలియన్ టన్నులను విద్యుత్తేతర వినియోగదారులు కొనుగోలు చేశారని, ఈ ఏడాది కేవలం 5 మిలియన్ టన్నులను మాత్రమే తీసుకోవడానికి కారణాలను ఈ సందర్భంగా సీఎండీ ఎన్.బలరామ్ తెలుసుకున్నారు. దీనిపై అన్ని సంస్థల ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి తో తమకు దశాబ్దాల అనుబంధం ఉందన్నారు. రవాణా సమస్యలు లేకుండానే సింగరేణి నుంచి బొగ్గు తీసుకునే అవకాశం కూడా ఉందన్నారు. కానీ, పోటీ మార్కెట్లో ఇప్పటికే తాము ఇబ్బందికర పరిస్థితులు ఎదుర్కొంటున్నామని, సింగరేణి బొగ్గు ధరలు ఎక్కువ ఉన్నందున తాము అంతకన్నా తక్కువ ధరకు లభిస్తున్న కోలిండియా , విదేశీ బొగ్గు వైపు మొగ్గు చూపాల్సి వస్తుందని పేర్కొన్నారు. దూర ప్రాంతాల నుంచి బొగ్గును కొనుగోలు చేస్తున్నప్పటికీ సింగరేణి ధరతో పోల్చితే తక్కువకే లభిస్తోందన్నారు. బొగ్గు ధరను తగ్గిస్తే సింగరేణి నుంచి స్వీకరించడానికి సంసిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.

# యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీ నర్సింహస్వామి బ్రహ్మోత్సవాలు తేదీలు ఖరారు



**యాదగిరిగుట్ట :** తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర్సింహస్వామి ఆలయం బ్రహ్మోత్సవాలకు సిద్ధమైంది. యాదగిరిగుట్ట ఆలయంలో మార్చి 1 నుంచి 11 వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. మార్చి 7న ఎదుర్కోలు మహోత్సవం, 8న తిరు కళ్యాణోత్యవం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మార్చి 9న దివ్య విమాన రథోత్సవం జరగనుంది. బ్రహ్మోత్సవాల దృష్ట్యా ఆలయంలో కళ్యాణాలు, హోమాలు, జోడు సేవలు, ఏకాదశి లక్ష పుష్పార్చణ సేవలను రద్దు చేసినట్లు యాదగిరిగుట్ట ఆలయ అధికారులు తెలిపారు. కాగా, యాదగిరిగుట్టలో పంచనారసింహస్వామి పుణ్యక్షేత్రంలో బ్రహ్మోత్సవాలు నిర్వహించడం ఈ ఏడాదితో 70 సంవత్సరాలు పూర్తవుతాయి. ఇక, కృష్ణశిలతో పునర్ నిర్మితమైన ఆలయంలో మూడోసారి జరగనున్నాయి ఈ వేడుకలు. తాజాగా, 50.5 అడుగుల ఎత్తు, ఐదంతస్తుల కృష్ణశిల విమాన గోపురం బంగారు కవచాలతో రూపొంది మహా దివ్యంగా దర్శనమిస్తోంది. ఈ నేపథ్యంలో ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు మార్చి 1న ప్రారంభమై 11న సహస్ర ఘటాభిషేకంతో ముగుస్తాయి. కాగా, యాదాద్రిలో నరసింహ స్వామివారు ఉగ్ర, జాల్వా, యోగ, గండబేరుండ, శ్రీలక్ష్మీ సమేత నారసింహుడిగా ఈ క్షేత్రంలో కొలువై ఉన్నారు. ఉగ్ర ఆకృతిలో వ్యాఘ్ర రూపంలో భయాన్ని తొలగిస్తారు. బాధల నుంచి విముక్తి కలిగించే దయామయుడిగా అఖండ జ్యోతి స్వరూపంలో అభయమిని స్తారు. న మ్మికొలిచినవారికి కొంగుబంగారమై గండబేరుండ రూపంలో దర్శనమిస్తారు. యోగ ముద్రలో భక్తులకు మానసిక ప్రశాంతత కలిగిస్తూ యోగానంద నారసింహుడిగా పూజలందుకుంటారు. ఈసారి బ్రహ్మోత్సవాలకు పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉండటంతో అందుకు తగినట్లుగా ప్రభుత్వం, ఆలయ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.